ANDHRA BHOOMI SECUNDERABAD Phone No 74003.

ఉదయం ★★ Regd: A-309.

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్యాజుయల్ 99 అం॥ వరకు		
కంట్రాక్టు	కాలం అం॥ 13	4-00
100 అం. 12 నెలలు	,,	3 00
కంపెనీలు పెండరు కోరు నోటీసులు	,,	6 00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	,,	4-00

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరా శాస్త్రి

110406

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	నేరుగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు 15-00	రు. 12.00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25
నెలకు	రు 2-85	రు. 2-25

సంపుటి: 2 సంచిక: 318 ★ సికిందరాబాద్. 3-9-1962 సోమవారం ★ 4 పేజీలు: 7 నయా పైసలు

ఇరాన్ వాయువ్య ప్రాంతంలో కనీ వినీ ఎరుగని తీవ్ర భూకంపం

నాలుగువేల మందికి పైగా దుర్మరణం పాలైనట్టు అంచనా: 8 వేల చదరపుమైళ్ళ మేరలో పెక్కుపట్టణాలు గ్రామాలు ధ్వంసం

టెహరాన్ సెప్టెంబరు 1 [రాయిటర్]

ఇరాన్‌లో నిన్నరాత్రి సంభవించిన ప్రళయసదృశమైన తీవ్ర భూకంపంలో నాలుగువేల మందికి పైగా మరణించినట్టు అనధికార వర్గాలవారు పేర్కొంటున్నారు.

టెహరాన్‌కు పశ్చిమంగా ఉన్న ప్రాంతంలో 1000 మంది వ్రణులు గల ఒక గ్రామంలో 70 మంది మాత్రమే బతికి బయటపడ్డట్టు 'ఇకెలాన్' అనే టెహరాన్ పత్రిక నేటి సాయంకాలపు సంచికలో పేర్కొన్నది. జావిన్ అనే ఒకగ్రామంలోనే 200 పైగా మృతదేహాలు శిథిలాలమంచి వెలికి తీశారట.

8 వేల చదరపుమైళ్ళమేర ఈ భూకంపానికి గురి అయింది.

పెక్కు పట్టణాలు గ్రామాలలో సైనిక దళాలు శిథిలాలక్రింద మృతదేహాలు బయటికి తీస్తున్నాయి.

టెహరాన్‌లో పెక్కు భవనాలు ధ్వంసమైనవి. ఇంతతీవ్రమైన భూకంపాన్ని గత 50 సంవత్సరాలలో ఎన్నడూ ఎరుగరని వయోవృద్ధులు పేర్కొన్నారు.

గత ఐదు సంవత్సరాలలో సంభవించిన మూడు భూకంపాలలోను కలిసి మృతులసంఖ్య 7600 మాత్రమేనట.

ఈ విలయానికి గురి అయిన పెక్కు గ్రామాలు మారుమూలల పర్వత సీమలలో ఉన్నవి. హెలికాప్టర్ల ద్వారా మాత్రం సమయం అందవలసి ఉన్నది. రైళ్ళల రాకపోకలు సంబంధాలు టెలిగ్రాఫ్ తీగెలు తెగిపోయినవి.

ఇరాన్ రేడియో టెలివిజన్ సంస్థ అధ్యక్షుడు తొలుత 400 మంది 500 మంది వరకు మరణించినట్టు పేర్కొన్నారు కొలది సేపటికే 1000 మందికి పైగా చనిపోయినట్టు ప్రకటించారు

టెహరాన్‌లో నేడు ఉదయం కూడా స్వల్పంగా భూమి కంపించింది. తీవ్ర భూకంపం తిరిగి సంభవిస్తుందనే భయంతో టెహరాన్ నగర ప్రజలలో అధిక భాగం నిన్న రాత్రి అంతా వీధులలోనే గడిపారు.

నిన్న రాత్రి భూకంపం ప్రజల మేను మరచి నిద్రిస్తున్న సమయంలో సంభవించినందున మృతులసంఖ్య అత్యధికం కావటానికి అవకాశం ఏర్పడింది.

టాస్థాన్ అనే పట్టణం పరిసరాలలోని 75 గ్రామాలు నామరూపాలు లేకుండా నిర్మూలమైనట్టు రెడ్ లయన్ అధికారులు ప్రకటించినట్టు ఎ.పి. వార్తా సంస్థ పేర్కొంటున్నది.

సత్వరమే పూర్తిగా సహాయ కార్యక్రమాలను నిర్వహించవలసిందిగా ప్రస్తుతం కాస్పియన్ సముద్ర ప్రాంతంలో విహరిస్తూ ఉన్న ఇరాన్ రాజు ఉత్తర్వులిచ్చారు.

ఎ.పి. వార్తాసంస్థ ఇలా పేర్కొంటున్నది.

వెయ్యి మందికిపైగా భూకంపంలో మరణించినట్టు అధికారికంగా ప్రకటన వెలువడింది.

ఇరాన్ వాయువ్య ప్రాంతంలో ఈ భూకంపం సంభవించింది.

ఒకే గ్రామంలో 3 వేలమంది మృతి

భూకంపం ఎల్లి ఫుల్కిన్ ప్రదేశంలో ఉన్న డారెఫాన్ అనే ఒకే గ్రామంలోనే 3000 మంది ప్రజలు మరణించినట్టు టెహరాన్ రేడియో నేటిరాత్రి ప్రసారంలో పేర్కొన్నది.

పిచ్చిన్నకర ధోరణిని కఠినంగా రూపుమాపాలి

జాతీయసమైక్యత, ప్రాంతీయ సంఘానికి ప్రముఖుల విజ్ఞప్తి

మద్రాసు సెప్టెంబరు 2 యు యస్ ఐ దేశ మంది వేర్పాటువాదాలని పాగిస్తున్న ప్రచారాన్ని కఠినంగా అణచవలిసిన అవసరం ఎంతో ఉందని జాతీయ సమైక్యత ప్రాంతీయతా సంఘసమావేశం రెండవరోజున కమిటీని కలుసుకొన్న పలువురు ప్రముఖులు పునరుద్ఘాటించారు

దక్షిణాదిన డి. యం. కే పార్టీకి తగినంత బలంలేదని వారికోర్కెలన్నీ ఊహాజనితములనికూడా వీరు అన్నారు.

నేటి మధ్యాహ్నం ఈ కమిటీని కలుసుకొన్న ఐదుగురు ప్రముఖులలో మద్రాసు అసెంబ్లీ స్పీకరు శ్రీ అలపాండియన్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ కె సుబ్రహ్మణ్యంలు కూడా ఉన్నారు. దేశంలో ఐక్యతను వ్యతిరేకిస్తూ వివిధ ప్రదేశాలలో ఒక కుమారుడు తనతల్లికి వ్రాసిన ఉత్తరం ప్రభుత్వం రివ తరగతికి నిర్ణయించిన పాఠ్యగ్రంథంలో ఉన్నదని ఆ గ్రంథాన్ని శ్రీ బాలసుబ్రహ్మణ్యం కమిటీకి సమర్పించారు. కమిటీ ఒకరైన సభ్యులలో ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్ ఆ పాఠ్యగ్రంథాన్ని పరిశీలించేందుకై తీసుకొన్నట్లు తెలుస్తున్నది.

విడిపోవటం అన్నఅంశానికి సంబంధించినంతవరకూ రాజ్యాంగంలో ఉన్న వివరణ అసందిగ్ధంగా ఉన్నదని దానిని సహేతుకంగా వివరించాలని శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపినట్లు తెలుస్తున్నది. కాని అట్టి రాజ్యాంగసవరణకు వచ్చే జనరల్ ఎన్నికల ఫలితాలవరకు వేచి ఉండాలని కూడా ఆయన అన్నారు.

సిర్పూర్ సిరిల్క్ ఫ్యాక్టరీలను ప్రభుత్వం స్వాధీన పరచుకోవాలి

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ సెక్రటరియేట్ ప్రకటన

హైదరాబాదు సెప్టెంబరు 2 (పి.టి.ఐ) సిర్పూర్ కాగితం పరిశ్రమ ఫ్యాక్టరీలు కార్మికుల న్యాయసమ్మతమైన కోర్కెల అంగీకరించి రోజుకు ఫ్యాక్టరీలను తెరువడానికి మేనేజ్‌మెంటు పైన రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడితీసుకరావాలని భారత కమ్యూనిస్టుపార్టీ రాష్ట్ర యూనిట్ సెక్రటేరియట్ నేడు ఒ ప్రకటనద్వారా అభ్యర్థించింది

రైళ్ళరాకపోకలప్రతిష్టంభన; సత్వర సహాయానికై షా ఉత్తర్వు

ఈనెల 26న సమితి జనరల్ అసెంబ్లీలో అయూబ్ ప్రసంగం

కరాచీ సెప్టెంబర్ 2 పి.టి.ఐ

కెనడా పర్యటన ముగించుకొని తిరుగు ప్రయాణంలో ఈనెల 26వ తేదీన సమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో పాకిస్థాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ ప్రసంగిస్తారు.

పాక్ విదేశాంగమంత్రి మహమ్మదలి నేడిక్కడ ఈ విషయాన్ని వెల్లడించారు.

ముస్లింలీగ్ పునరుద్ధరణ పదమ్సులో పాల్గొనే నిమిత్తం మహమ్మదాలి ఇక్కడకువచ్చారు.

అయూబ్ ఆ సందర్భంలోనే ఆమెరికా అధ్యక్షుడు కెన్నెడీని కలుసుకొని ఉభయులకు ఆసక్తికల వివిధాంశాలపై చర్చలు జరపనున్నట్టుకూడా మహమ్మదాలి వివరించారు.

సమితిలో పాక్ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించేనిమిత్తం మహమ్మదాలి న్యూయార్కుకు వెడతారు

తూర్పు పాకిస్థాన్ పత్రికలపై అయూబ్ ఆగ్రహం

ఢాకా సెప్టెంబర్ 2

పాకిస్థాన్‌లోని తూర్పు పక్కి మహాగాణమధ్య విద్వేషాలాపాలను ప్రచారంచేస్తున్నాయని తూర్పు పాకిస్థాన్‌లోని కొన్ని పత్రికలను అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నిశితంగా విమర్శించారు.

తూర్పు పాకిస్థాన్‌లోని కొన్ని పత్రికలకు ప్రభుత్వ అడ్వర్టయిజ్‌మెంట్లు ఇవ్వకపోవటంగురించి ఒ విలేకరి ప్రశ్నించగా అయూబ్ పై సమాధానం చెప్పారు.

వరద బాధితుల పునరావాసం తూర్పు పాకిస్థాన్ వరద బాధితులపునరావాస కార్యక్రమాల నిమిత్తం కేంద్రప్రభుత్వం 10 కోట్ల రూపాయలు ఇవ్వగలదని ఆయన హామీ ఇచ్చారు.

లీగ్ అధ్యక్షపదవికి మాజీ నాయకుని నిరాకరణ

లండన్ సెప్టెంబర్ 2 రాయిటర్

ముస్లింలీగ్ పునరుద్ధరణకై జరగనున్న సదస్సు అధ్యక్షపదవిని మాజీ నాయకుడు మహమూదాబాద్ రాజా నిరాకరించారు.

మసూచి నిర్మూలనకు దేశవ్యాప్త పథకం

కేంద్ర సలహా సంఘం సిఫారసు

న్యూఢిల్లీ సెప్టెంబర్ 2 (పి.టి.ఐ)

టీకాలను నిర్బంధంచేస్తూ కేంద్రప్రభుత్వం ఒక శాసనాన్ని రూపొందించాలని మసూచి నిర్మూలన కార్యక్రమ సలహా సంఘం ఇటీవల సూచించింది

అలాగాని పక్షంలో కార్యక్రమం పూర్తిఅయేవరకు 1958 అంటువ్యాధుల చట్టాన్ని అమలులో పెట్టవలసినదిగా రాష్ట్రాలన్నిటిని ఆదేశించాలని ఈ సంఘం కోరింది. వివిధ రాష్ట్రాలలో అనవసరమైన జాప్యమూహం పరకు మసూచి ప్రబలిగా ఉంటున్నదని వార్తలు వస్తున్నందున మసూచి నిర్మూలన సలహాసంఘం పై సూచనలు చేసింది. ఈ సంఘాన్ని కేంద్రప్రభుత్వ ఆరోగ్యశాఖ రూపొందించింది.

ఆరోగ్యశాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ యమ్ యస్. చదా అధ్యక్షతన ఇటీవలనే ఈ సంఘంలో సమావేశం జరిపి పై విధంగా సిఫారసు చేసింది.

ఒకేసారి జిల్లాలలో ఈ కార్యక్రమం రూపాన్ని అంచనా వేయాలని ముగురు సివియర్ హెల్త్ ఇన్‌స్పెక్టర్లు అర్హులైన ఒక ఆరోగ్యశాఖాధికారి నాయకత్వాన ఒక బృందంగా ఏర్పడి వివిధ రాష్ట్రాలు పర్యటనను జరుపటం హర్షణీయమని ఆరోగ్యశాఖ డైరెక్టర్ జనరల్ చేకరించిన వివరాలపై తక్షణ చర్య గైకొనాలని ఈ కమిటీ సిఫారసు చేసింది.

మసూచి నిర్మూలన కార్యక్రమం చేపట్టిన ప్రాంతాలలో ఆరోగ్యనియమాలకు సంబంధించిన సాహిత్యం విరివిగా పంచాలని దేశమంతటి మసూచి నిర్మూలనకై కార్యక్రమాల నిమిత్తం కేంద్రప్రభుత్వం 10 కోట్ల రూపాయలు ఇవ్వగలదని ఆయన హామీ ఇచ్చారు.

క్యూబాకు ఆయుధాల సరఫరాకు రష్యా సమ్మతి

మాస్కో సెప్టెంబర్ 2 రాయిటర్)

క్యూబాకు ఆయుధాలను సరఫరా చేయటానికి రష్యా అంగీకరించినట్టు వార్తా సంస్థ నేడు ప్రకటించింది.

క్యూబా పరిశ్రమల మంత్రి డాక్టర్ ఎర్నెస్టో గువెరో నాయకత్వాన ఇక్కడకు వచ్చిన ప్రతినిధివర్గం ప్రధాని క్రుశ్చేవ్‌తో జరిగిన చర్చలలో ఈ ఒప్పందం కుదిరింది.

సామ్రాజ్య వాదుల దురాక్రమణ చేష్టలకు వారణంగా ఆయుధాలు సరఫరా చేయవలసిందిగా క్యూబా రష్యాను కోరిందనే అంటే కాక తమ బలాలకు శిక్షణ ఇచ్చేనిమిత్తం నిపుణులను పంపవలసిందిగా కోరిందనే టాస్ వివరించింది.

న్యాయవంతమైన ఈ అభ్యర్థనకు అంగీకరించే హక్కు క్యూబాతో మైత్రికలవారికి ఉన్నదని టాస్ ప్రకటన పేర్కొంటున్నది

బ్రహ్మపుత్రానది నీటిమట్టం మరికొంత తగ్గుదల

గౌహతి సెప్టెంబర్ 2 [పి.టి.ఐ.] బ్రహ్మపుత్రానది నీటిమట్టం క్రమేపి తగ్గుతున్నది. అయినప్పటికీ పెద్ద ప్రమాదస్థాయికి 8 అడుగులు అధికంగా నీరు ప్రవహిస్తూనే ఉన్నది.

సెలవు

వినాయకచవితి సందర్భంగా నేడు "ఆంధ్ర భూమి" కార్యాలయానికి సెలవు. రేపటి [మంగళవారం] సంచిక వెలువడదు. బుధవారంనాడు పునర్దర్శనం.

జనరల్ మేనేజరు,
ఆంధ్ర భూమి

పార్లమెంటుకు చర్చిల్ తిరిగి పోటీ చేయరట

లండన్ సన్డే టైమ్స్ కథనం

లండన్ సెప్టెంబరు 2 [ఎ. పి]

పార్లమెంటుకు తిరిగి ఎన్నిక అవాలని సర్ విన్స్టన్ చర్చిల్ ప్లాను వేయటం లేదనే విషయం కన్సర్వేటివ్ పార్టీ సన్నిహిత వర్గాల ద్వారా తెలుస్తున్నదని "సండే టైమ్స్" పేర్కొన్నది.

మాజీ ప్రధాని తమ పార్లమెంటరీ సభ్యత్వాన్ని వదలుకొనవద్దని కోరుకొన్నాడు వచ్చే ఎన్నికలో వారు తిరిగి పోటీకి నిలవదలుచుకోవలేదని కన్సర్వేటివ్ పార్టీ వర్గాలు తెలుపుతున్నది. ఈ వార్తలపై వ్యాఖ్యానించడానికి విన్స్టన్ చర్చిల్ సైనికేటు కార్యదర్శి నిరాకరించారు.

విన్స్టన్ నియోజక వర్గంలో దీర్ఘకాల కన్సర్వేటివ్ ప్రతినిధి మాట్లాడుతూ. విన్స్టన్ చర్చిల్ తిరిగి పోటీ చేయాలని కోరుతున్నదనేది లేనిది తమకు తెలియదని విశదీకరించారు.

మలయా ప్రధాని లండన్ ప్రయాణం విరమణ

కోలాలంపూర్ సెప్టెంబర్ 2 (ఎ.పి.

మలయా ప్రధాని టుంకూ అబ్దుల్ రహిమాన్ వైద్యుల సలహాపై ఈ ఏడు కామన్వెల్త్ ప్రధానుల సమావేశంలో హాజరయ్యేనిమిత్తం లండన్‌కు వెళ్ళే సంకల్పాన్ని విరమించుకొన్నారు.

ఉప ప్రధాని అబ్దుల్ రజాక్ కామన్వెల్తు ప్రధానుల సమావేశానికి ఆయన బదులు వెళ్ళనున్నట్టు తెలుస్తున్నది.

మనీలా అగ్నిప్రమాదంలో 17మంది దుర్మరణం

మనీలా సెప్టెంబరు 2 ఎ.పి)

మనీలాలో నిన్న సంభవించిన అగ్నిప్రమాదంలో 17 మంది దుర్మరణం పాలైనట్టు పోలీసు అధికారులు తెలుపుతున్నారు.

ఆల్జీర్స్‌కు అభిముఖంగా బెన్ బెల్లా దళాల పురోగమనం

ఇరువర్గాలమధ్య బోఘ్రూ, ఎయిన్ బోసిమ్‌లవద్ద సంఘర్షణలు

ఆల్జీర్స్. సెప్టెంబర్ 2

బోఘ్రూ ఐన్‌బోసిఫ్‌ల వద్ద నాల్గవ సైనిక మండలి దళాలపైన రాజకీయ మండలి దళాలు దాడి జరిపాయనీ. తీవ్రమైన సంఘర్షణలు చెలరేగాయని ఆల్జీరియా నిన్న ప్రకటించింది.

ఈ దాడులకు సంబంధించి ఆల్జీర్స్ నగర వీధులలో పదర్శనలు జరపాలని ప్రజలకు ఈరేడియో ప్రసారం విజ్ఞప్తి చేసింది.

పదే అయిస్సా ఎమిషంలోని ఐరీ ఎగిల్ వద్ద కూడా సంఘర్షణలు జరిగినట్టు ఈరేడియో ప్రకటించింది

"ఈ సంఘర్షణలలో ఎంతమంది మరణించినదీ ఇంకా తెలియరాలేదు' అని ఈ రేడియో పేర్కొన్నది ఆల్జీర్స్‌ను ఆధీనంలో ఉంచుకొన్న నాల్గవ సైనిక మండలివద్దలేని ఆయుధ

(మిగతాకిరవ పేజీలో

వాగ్దాన భంగం జరిపినట్టు సమితిపై కటాంగా ఆరోపణ

ఎలిజబెత్‌విల్ సెప్టెంబరు 2 [ఎ.పి.]

కామిసా స్థావరాన్ని తటస్థ ప్రాంతంగా ఉంచగలమని లోగడ ఇచ్చిన హామీలను విరుద్ధంగా కాంగో కేంద్ర సైన్యపు సమితి ప్రవేశపెట్టినదని కటాంగా ప్రభుత్వం నేడు ఆరోపించింది.

సమితి ఈ విషయమై పంపిన ఆక్షేపణ లేఖపై కటాంగా విదేశాంగశాఖ మంత్రి వివరిస్తూ కింజా పంతకం రాశారు.

దేవయ్యా . . .

"అరెరే! కొంచెంలో పోయింది. ముందునెంబరుకొచ్చింది ఈసారి. యింత వొచ్చేసారి తప్పకుండా మనం కొట్టేస్తామన్నమాట!"

ఆల్జీర్స్ నగరపరిసరాల్లో సంకుల సమరం

ఆల్జీర్స్ సెప్టెంబరు 2 (రాయిటర్)

ఆల్జీర్స్‌నగరంలోని కాస్బాప్రాంతంలో నేటి రాత్రి సంకులసమరం చెలరేగింది.

పర్యవర్యకులు గుంపులు గుంపులుగా ఈ స్థలానికి పరుగులెత్తారు.

ఈ సంఘటనలలో ఇద్దరు మరణించారు. పెక్కుమంది గాయపడ్డట్టు తెలుస్తున్నది.

రాష్ట్ర సంక్షేమనిధి రాఫిల్ డ్రా:

నిజామాబాద్ జిల్లా ఉపాధ్యాయునికి ప్రథమ బహుమతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు సెప్టెంబరు 2

ఆంధ్ర ప్రదేశ్ వెల్ఫేర్‌ఫండ్ రాఫిల్ డ్రాలో ప్రథమ బహుమతి హిందుస్థాన్ అంబాసిడర్ మోటారుకారు నిజామాబాదు జిల్లాకు చెందిన ఒక స్కూలు టీచరు శ్రీ బి జయరామిరెడ్డికి లభించింది మోటారుకారు వెల సుమారు 14 000 రూపాయలు.

డ్రా ఇవాళ మధ్యాహ్నం ముఖ్యమంత్రి శ్రీయస్. సంజీవరెడ్డి పోలీసులు సివిలు అధికారుల సమక్షంలో జరిగింది. శ్రీ సంజీవరెడ్డి సతీమణి శ్రీమతి నాగరత్నమ్మ టికెటు తీశారు.

ప్రథమ బహుమతి నిజామాబాదు జిలా కోటగిరికి సమీపంలో నున్న పళోండు గ్రామపాఠశాల నివాసి ఉపాధ్యాయుడు శ్రీ జయరామి రెడ్డికి ద్వితీయ బహుమతి 10.000 రూపాయలు రొక్కం పశ్చిమ గోదావరి జిల్లా తణుకు తాలూకాకు చెందిన ముక్కామల గ్రామవాసి శ్రీ కె. వెంకటరత్నంకు లభించింది 5000 రూపాయల రొక్కంగల తృతీయ బహుమతి విశాఖపట్నం జిలా తుమ్మలవల్లి గ్రామానికి చెందిన శ్రీమతి వి. వెంకట సత్యవతికి లభించింది.

ముఖ్యమంత్రి ఆ సందర్భంలో క్లుప్తంగా మాట్లాడుతూ రాఫిల్ అన్నదే అర్థమ అభిప్రాయపడ్డారు.

ఇదివరకు ప్రథమ బహుమతి ఒక రిక్షా డ్రైవరుకు లభించిన విషయాన్ని జ్ఞాపకం చేస్తూ ఈసారి కూడా బహుమతులు పేదవారికే లభించగలవని ముఖ్యమంత్రి తమ ఆశాభావాన్ని ప్రకటించారు.

సంక్షేమనిధి కోశాధికారి ఆంధ్రాబ్యాంకు ఎజంటు శ్రీ డి. యస్ శర్మ నివేదిక సమర్పిస్తూ రాఫిల్ ద్వారా ఇంతవరకు మొత్తం 7 80 000 రూపాయలు సమకూరాయని 9 వేల రూపాయలు బహుమతుల కింద పంచి పెట్టడం జరిగిందని తెలియజేశారు.

జిల్లా కమిటీల ద్వారా పోగుచేయబడిన మొత్తాలు ఆయాజిల్లాలకే వినియోగపరచబడతాయని కేంద్రనిధి నగరంలో గల ఆర్థోపెడికల్ ఆస్పత్రికి అనుబంధంగా అంగవైకల్యం తొలిగిన వారికి శరీరాలయాన్ని నిర్మాణం చేయడానికి వ్యయం పరచడం అవుతుందని తెలిపారు.

ప్రథమ బహుమతి నిజామాబాదు జిల్లా ఉపాధ్యాయుడు కావటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

జీవితశేషాన్ని సర్వోదయ ఉద్యమానికి అంకితంచేయాలని గవర్నర్ సచార్ సంకల్పం

నిర్మాణ కార్యకర్తలు ఏర్పాటు చేసిన వీడ్కోలుసభలో ప్రకటన

[ఆంధ్రభూమి ప్రతినిధి]

హైదరాబాదు, సెప్టెంబర్ 2

మద్యనిషేధం వంటి సంస్కరణల సాఫల్యానికి కేవలం ప్రభుత్వాధికార వినియోగ మాత్రమే చాలదనీ, సర్వోదయ మండలి వంటి స్వచ్ఛంద సంస్థల కృషి కూడా అవసరమని రాష్ట్ర గవర్నర్ సచార్ నేడిక్కడ అన్నారు.

రాష్ట్రంలో నిర్మాణ కార్యకర్తలు వివిధ సంస్థలవారు తన గౌరవార్థం ఏర్పాటుచేసిన వీడ్కోలుసమావేశంలో ప్రసంగిస్తూ మద్యపానమనే దురలవాటాన్ని నిశ్శేషంగా తుడిచిపెట్టవలసిందిగా శ్రీ సచార్ ఉద్బోధించారు.

రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించారు.

పి. టి. ఐ. వార్తాసంస్థ ఇంకా యిచ్చింది వివరాలను తెలుపుతున్నది.

రాష్ట్ర ప్రభుత్వం మద్యనిషేధాన్ని అమలు జరిపింది. అయినా ఈమద్యపానమనే దురలవాటునిర్మూలించడంలో సర్వోదయ కార్యకర్తలు పాల్గొనగలిగినంతో ఉన్నది.

భౌతిక సౌఖ్యాలే ప్రధానధ్యేయంగా సర్వజాతిప్రజలు భావిస్తున్న నేటి తరుణంలో అభివృద్ధి సర్వతోముఖం కావడానికి అత్యంత ప్రధానమైన ఆధ్యాత్మిక ప్రవృత్తి విశిష్టతను ప్రజలకు విశద పరచటం సర్వోదయవాదుల కర్తవ్యమని శ్రీ సచార్ అన్నారు

పదవీ విరమణానంతరం సర్వోదయ కార్యక్రమంపై తమ యావచ్ఛక్తిని కేంద్రీకరించి కృషి చేయాలనిసంకల్పించినట్టు శ్రీ సచార్ ప్రకటించారు.

గత 45 సంవత్సరాలుగా శ్రీ సచార్ చేసిన మహత్తర ప్రజాసేవను శ్రీ సంజీవరెడ్డి వివరించారు.

గాంధీజీవల్ల ఉత్తేజితుడైన నేరుగా ఆయన నాయకత్వం ప్రజాసేవ ప్రారంభించిన వారిలో శ్రీ సచార్ ఒకరని శ్రీ సంజీవరెడ్డి వివరించారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ హోదాలో ఆయనవల్ల రాష్ట్రప్రభుత్వానికి ప్రజలకు అత్యంత ఆదరపాత్రులైనవారని ఆయన వివరించారు.

శ్రీయుతులు ప్రభాకర్ జీ నరేంద్రజీ కూడా ప్రసంగించారు.

గురుద్వారాలో వీడ్కోలు సభ

నగరంలోని వివిధ సంస్థలు గవర్నర్ శ్రీ భీంసేన్ సచార్ కు శ్రీ గురుసింగ్ సభ గురుద్వారాలో ఒక సన్మాన సభాస్థానాన్ని సమర్పించాయి.

సుమారు 50 సంస్థల తరపున శ్రీ సచార్ కు పుష్పమాలలు సమర్పించారు.

శ్రీమతి కుముదినీదేవి చదివారు.

శ్రీ సచార్ సమాధానమిస్తూ తమకు సన్మానించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ నుండి శాసనసభ్యులు వెళ్ళిపోతున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని శాసనసభ్యులు పరిశీలిస్తూ ఉండగలమని అన్నారు.

ఎంతో శ్రమపడి పాల్గొంటుకొన్న స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోవాలని కులతత్వం ప్రాంతీయతత్వం సంకుచిత తత్వాలను విడనాడాలని శ్రీ సచార్ ఉద్బోధించారు.

పబ్లిక్ వర్క్స్ శాఖమంత్రి శ్రీ మీర్ అలీఖాన్ ఇంకా తదితరులు గవర్నర్ సచార్ సేవను ప్రశంసిస్తూ ప్రసంగాలు చేశారు.

భారత స్కౌట్లు వీడ్కోలు

ఆంధ్రప్రదేశ్ భారత స్కౌట్లు గైడ్లు గవర్నర్ దంపతులకు వీడ్కోలు పలికారు.

తమకు వీడ్కోలు చెపుతున్న సందర్భంలో శ్రీ సచార్ స్కౌట్లను ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో ఐక్యత సమైక్యతాభావం కోసం అవిరళమైన కృషి సాగుతున్న నేటి తరుణంలో అవిరామంగా ఇక్కడ ప్రత్యక్షంగా కనిపిస్తున్నారాయన్నారు.

వీడ్కోలు సందేశం

రేపురాత్రి ఆకాశవాణి హైదరాబాద్ నుంచి ప్రసారం

పదవీ విరమణను చెస్తున్న రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ బాల్లవ తేదీబాడు వీడ్కోలు సందేశాన్ని యిస్తారు. ఆరోజురాత్రి ఎనిమిదిగంటలకు ఈ సందేశాన్ని ఆకాశవాణి హైదరాబాద్ ఏ. పి. స్టేషన్లనుండి విన వచ్చును.

ఎగుమతి వ్యాపారంచేసే సంస్థలకు పరిగణన

నిబంధనలు సడలించటానికి ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ సెప్టెంబర్ 2 పి.టి.ఐ.

ఎగుమతి సంస్థలవరిగణన విషయంలో కేంద్రప్రభుత్వం నియమావళిని సవరించింది.

ఎగుమతుల అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా గుర్తించబడిన సంస్థలకు ప్రధానమైన పాత్ర కేటాయించారు. దేశంలో ఎగుమతి సంస్థల స్థాపనకు అనుగుణ్యంగా పరిగణనకు సంబంధించిన నియమాలను సులభతరం చేశారు.

ఈ దిగువ పేర్కొన్న పరతులను సంతృప్తి పరచే ఏ సంస్థనైనా ఎగుమతి సంస్థగా గుర్తించడానికి ప్రభుత్వం పరిశీలించ కలదని అధికార పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు

(1 1956 సంవత్సరం కంపెనీల చట్టంక్రింద ఆ సంస్థ రిజిస్టరు అవ్వాలి.

(2) ప్రధానంగా ఎగుమతిచేసే ఉద్దేశ్యంతో నివిధ రకాలవరకుతో వ్యాపారం చెస్తుండాలి లేదా చేయడానికి సంకల్పించాలి.

3) ఎగుమతి సంస్థల పక్షాలు ఎగుమతి వ్యాపారంలో తగినంత అనుభవం కలిగిన వారుగా వుండాలి. లేనిపక్షంలో పరిగణన శాఖాధికారి ప్రతినిధి పై యిస్తారు

బస్తీ జిల్లాలో పోలీసు కాల్పులు: ఇద్దరి మరణం, ఏడుగురికి గాయాలు

బస్తీ సెప్టెంబర్ 2 (పి. టి. ఐ)

బస్తీ జిల్లా తహసిల్ ఖలీలాబాద్ దనట్ గ్రామంలో ఆగస్టు 30 తేదీనాడు "చట్ట వ్యతిరేకంగా గుమిగూడిన జనాన్ని" చెదరగొట్టేందుకు పోలీసులు జరిపిన కాల్పులలో 9 మంది గాయపడారు. వారిలో యిద్దరు అస్పత్రిలో కొనిపోతుండగానే మరణించారు.

పోలీసుదళం సహాయంతో తమ కార్యక్షేత్రాన్ని నిర్వహిస్తున్న రెవెన్యూ సిబ్బందికి కలిగించటానికి అహింసా పద్ధతులను వినియోగించాలని వినయ

మహాత్మాగాంధీ సమాధి నిర్మాణం ప్రగతి

ప్రధాని పరిశీలన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3

మహాత్మాగాంధీ సమాధి నిర్మాణం ఎంతవరకూ సాగిందో చూడడానికి ప్రధానమంత్రి యీఉదయం రాజఘాట్ సందర్శించారు.

కేంద్ర నిర్మాణ గృహనిర్మాణ, వరదల శాఖామంత్రి శ్రీ మెహర్ చంద్ ఖన్నా ప్రధానమంత్రి వెంటవున్నారు. ఈ సమాధి 8 అడుగుల పొడవూ 8 అడుగుల వెడల్పూ 16 అంగుళాల ఎత్తుగల నల్లగ్రానైట్ రాళ్ళతో నిర్మించబడింది సమాధి నిర్మాణంలో తొలిదశలో చాలా భాగం పని పూర్తిఅయింది. రాతిదళ కార్యక్రమానికంతకూ రు. 37 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా ఈయేడాది అక్టోబరునాటికి సమాధి నిర్మాణంలో తొలి దశ పూర్తవుతుందని అనుకుంటున్నారు.

సమాధి నిర్మాణంలో రెండవదశ కార్యక్రమాన్ని ప్లానులూ పటాల సహాయంతో ప్రధానమంత్రికి వివరించారు. ద్వితీయ దశ కార్యక్రమానికి కాదావురు. 50 లక్షలు ఖర్చు అవుతుంది.

ఢిల్లీలో భావ సమైక్యతా సంఘం సమావేశం

న్యూఢిల్లీ సెప్టెంబర్ 2

కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ రాజస్థాన్ గవర్నర్ డాక్టర్ సంపూర్ణానంద అధ్యక్షత క్రింద నియమించిన భావ సమైక్యతా సంఘం రెండు రోజుల పాటు యిక్కడ సమావేశ మయింది. నిన్నటితో ఆఖరైన యీ సమావేశానికి పోఖరైన సభ్యులు పాల్గొన్నారు. శ్రీమతి ఇందిరాగాంధీ ప్రొఫెసరు టి. ఎమ్. అద్వాని శ్రీ హెన్రీ డామ్యూల్ ఎమ్. పి. డాక్టర్ బోడ సింగ్ శ్రీ అశోక్ మెహతా శ్రీ ఎ. టి. జార్జ్ ఎమ్. పి. ప్రొఫెసరు హిరెన్ ముఖర్జీ ఎమ్. పి. శ్రీ ఎ. ఎ. పై ప్రొఫెసర్ ఎమ్. ఎస్. శ్రీనివాస్ శ్రీ కురువిలా జాకోబ్ డాక్టర్ బి. ఎస్. హైకర్ పాల్.

ఈ సంఘాధ్యక్షుడూ సభ్యులూ ఢిల్లీలో రాష్ట్రపతి డాక్టర్ యస్. రాధాకృష్ణన్‌ను కలుసుకున్నారు. ఈ సంఘం నివేదిక త్వరలోనే భారత ప్రభుత్వానికి సమర్పించ బడుతుంది.

హిమాచల్‌ప్రదేశ్ అడవులలో కిలప అధికోత్పత్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2

హిమాచల ప్రదేశ్‌లోని అరణ్యాలలో కిలప, కాగితం పరిశ్రమలో ఉపయోగించే మెత్తని కిలప అధికంగా ఉత్పత్తి చేయడానికిగాను సుమారు రు. 60 లక్షలు ఖర్చుకాగల ఒక సమగ్ర పథకానికి ఈ కేంద్ర పాలిత ప్రాంతపు సలహా సంఘం ఆమోదం లభించింది. ఈ సలహా సంఘం ఇక్కడ దేశీయ వ్యవహారాల మంత్రిత్వశాఖలో మంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ అధ్యక్షత క్రింద సమావేశమైంది.

ఈ పథకం మూలంగా అనేకమంది కార్మికులకూ వనిదొరకడమే కాకుండా 1963-67వ సంవత్సరం నుంచి సాలుకు సుమారు రూ 25 లక్షల ఆదాయం వస్తుందని ఈ సమావేశంలో తెలియచేయబడింది. హిమాచల్ ప్రదేశ్ పాలక సంస్థ సహాయంతో 1963 జూలై నుంచి ఒక కర్మాగారం ప్రారంభిస్తుందని కూడా సలహా సంఘ సభ్యులకు తెలియచేయబడింది.

టోగోలో భారతీయ రాయబారి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2

భారత ప్రభుత్వం టోగో రిపబ్లిక్ రాయబారి కార్యాలయ స్థాయిలో దౌత్య సంబంధాలను వెలికొల్పడానికి నిశ్చయించింది. సైప్రస్ లో ని భారత దేశపు హైకమీషనరు శ్రీ వరమేశ్వర్ నారాయణ్ హక్సార్ లాగోస్‌లో ఉంటూ టోగో రిపబ్లిక్‌లో రాయబారిగా కూడా పనిచేయడానికి నియమితులైనారని విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ నేడొక పత్రికా ప్రకటనలో వెల్లడించారు.

జాతీయ స్కాలర్ షిప్పుల పథకం

ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంచుకొన్న మరి కొంత మంది విద్యార్థులపేర్లు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2

ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలు 1962 వ సంవత్సరంలో నిర్వహించిన అంతిమ విశ్వవిద్యాలయ పరీక్షలలో మొదటి తరగతిలో అగ్రశ్రేణిలో ఉత్తీర్ణులైన తొమ్మిది మంది ఈ పథకం క్రింద విద్యార్థులకు జాతీయ స్కాలర్ షిప్పుల పథకం క్రింద [ఇంతకు ముందు ఈ పథకం క్రింద ఎంచుకోబడిన వారు కాక] స్కాలర్ షిప్పుల నిమిత్తం భారత ప్రభుత్వం ఎంచుకోవడం జరిగిందనీ, వారి ఎన్నిక ఈ పథకం యొక్క ఇతర నియమ నిబంధనలకు లోబడి ఉంటుందనీ కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ పత్రికా ప్రకటనలో చెప్పింది.

ఈ క్రింది విద్యార్థులు ఆంధ్ర విశ్వవిద్యాలయం నిర్వహించిన పీ యూనివర్సిటీ పరీక్షా ఫలితాలను బట్టి ఎంచుకోబడ్డారు.

1. ఎమ్. పణీంద్ర ప్రసాద్ రమేశ్ లాల్ నివేదన్ వద్యా ఈపథకం యొక్క నియమ నిబంధనల నమసరించి ఈ ఉద్దేశంలో ఒకరిని ఎంచుకొంటారు. 2. షేక్ సుహబూబ్ ఖాన్. 3. డి. రాధాశ్యామ్ 4. టి. సుబ్బరాయశర్మ. ఈ క్రింది విద్యార్థులు ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహించిన పీయూనివర్సిటీ పరీక్షా ఫలితాలను బట్టి ఎంచుకోబడ్డారు 5. యోగీంద్రనాథ్ మహేంద్ర కె. యశోధర ఈ పథకం యొక్క నియమ నిబంధనలనుసరించి ఈ ఉద్దేశంలో ఒకరిని ఎంచుకొంటారు. 7. మహమ్మద్ నిజాం అలీముఖాన్, అజాదీ అలీ. ఈ పథకం యొక్క నియమ నిబంధనలనుసరించి ఈ ఇద్దరిలో ఒకరిని ఎంచుకొంటారు. ఈ క్రింది విద్యార్థులు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నిర్వహించిన పరీక్షా ఫలితాలను బట్టి ఎంచుకోబడ్డారు. 7. శ్రీకృష్ణ మూర్తి, పీయూనివర్సిటీ. 8. వయ్యద్ అహమ్మద్ జాహా [ప్రీప్రొఫెషనల్—వ్యవసాయం] 9. ఎమ్. ప్రసాద రెడి [ప్రీప్రొఫెషనల్—నేను వైద్య శాస్త్రం]

ఉపఎన్నికలలో కాంగ్రెస్ ఓటమి

పార్టీలో అంతఃకలహాలే కారణమని శ్రీ జయప్రకాశ్ వ్యాఖ్య

మధురై, సెప్టెంబర్ 2 (పి.టి.ఐ.)

కాంగ్రెస్ అగ్ర నాయకులలో కొందరు అధికార స్థానాలను వదలి తిరిగి పార్టీలోకి ప్రజల నడుమకు రావాలని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నిన్న ఇక్కడ సూచించారు.

ఆ విధంగా వారు పార్టీని పటిష్టం చేయవచ్చునని, అవినితివంటి కళంకాల నుంచి పార్టీని బహిష్కరించ వచ్చునని ఆయన అన్నారు.

ఇటీవలి ఉపఎన్నికలలో కాంగ్రెస్ ఓటమిపై వ్యాఖ్యానిస్తూ, సంస్థలోని అంతఃకలహాలే దానికి కారణమన్నారు.

పార్టీ రాజకీయాలతో వ్యక్తిగతంగా తనకు సంబంధం లేదనీ, రానున్న పెక్కు సంవత్సరాల కాలం దేశ భవిష్యత్తు కాంగ్రెస్ భవిష్యత్తుతో ముడిపడి ఉన్నదనీ ఆయన అన్నారు.

ప్రపంచ వైజ్ఞానిక సంస్థ కార్యనిర్వాహక మండలి సమావేశం

న్యూఢిల్లీ సెప్టెంబరు 2

పారిస్‌లో గత నెల 29 వ తేదిన ప్రపంచ వైజ్ఞానిక సమితి కార్యనిర్వాహక మండలి సమావేశంలో 1961-62 వ సంవత్సరపు ఆ సంస్థ నిర్వహణ నివేదికపై చర్చించగా అనేక రాజ్యాలు యీ సంస్థలో చేరడం ముదావహమనీ, అనేకాలలో ప్రపంచ వైజ్ఞానిక సంస్థ పాల్గొనడం వల్ల విద్యావివృద్ధి కార్యక్రమాలు విశేషంపొందాయనీ భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వశాఖ కార్యదర్శి అన్నారు.

అనేకా రాజ్యాల అభివృద్ధి కార్యక్రమాలపట్ల భారతదేశం అధిక శ్రద్ధా శక్తులు ప్రదర్శిస్తోందనీ ఆయనచెప్పారు. ప్రపంచ వైజ్ఞానిక సమితి కార్యక్రమాలను అమలు జరపడంలో విద్యా కార్యక్రమాలకు అధికప్రాధాన్యం యివ్వడం పట్ల సంతృప్తి వ్యక్తపరిచారు. అయితే గోష్ఠులనూ, సమావేశాలనూ ఎక్కువగా యేర్పాటు చేయడంవల్ల ఖర్చులు ఎక్కువ అవుతుందిగానీ, వాటివల్ల శాశ్వత ఫలితాలు వుండవని శ్రీ కర్వాల్ విమర్శించారు.

భారత దేశంలో యీ సంస్థ సహాయ కార్యక్రమాలను అమలు జరుపుతున్నందుకు ఆయన యీ సంస్థకు ధన్యవాదాలు తెలిపారు.

న్యూఢిల్లీ సెప్టెంబరు 2

732 కోట్ల రూపాయల వ్యయంతో జాతీయ రాజధాని న్యూఢిల్లీ యాభై దంతడానికి ఉద్దేశించిన 20 యేళ్ళ బృహత్పథకానికి నేడు ప్రభుత్వ ఆమోదాన్ని పొంది అమలులోకి వచ్చినది.

న్యాయశాస్త్రపరిశీలనలో కామన్వెల్తు దేశాలమధ్య సహకార పథకం

లండన్, సెప్టెంబర్ 2

న్యాయ చట్టాల పునర్వ్యవస్థీకరణలో కామన్ వెల్తు దేశాలమధ్య పరస్పర సహాయమునకు ఉపయోగపడే కొత్త పథకానికి ప్రారంభించినట్లు బ్రిటిష్ హైకమీషనర్ కార్యాలయం ప్రకటించినది.

న్యాయచట్టంలో కొత్త అంశాలకు సంబంధించిన పరిధానంగా చట్టాల వివరణ సమాచారమును కామన్ వెల్తులోని దేశాలకు అందచేయడం యీ పథకానికల లక్ష్యం. న్యాయచట్టాల తయారు చేయడంలో లేదా న్యాయశాస్త్ర సమస్యల పరిశీలనలో యీ పథకానికి సహకారం కామన్ వెల్తు దేశాలకు సహాయం అర్థించుతుంది.

లండన్‌లోని బ్రిటిష్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నేషనల్ కంపారిటివ్ లా సంస్థ ఆధ్వర్యాన అమలు జరుగుతుంది. ఈ పథకం కామన్ వెల్తు దేశాలలోని న్యాయశాస్త్రాలతో యీ సంస్థ సంబంధాలు జరుపుతుంటుంది. విశ్వవిద్యాలయాలలోని న్యాయశాస్త్ర విభాగముల వంటి వాటిని కూడా సంప్రదించుతారు.

వ్యవసాయ విజ్ఞానం

సెప్టెంబరు నెల సూచనలు

పునాసపైర్లు పెరుగుతూ వుండేవేడి వాన కారిది. ఈ సమయంలో యజమానికి శ్రద్ధ అవసరం. ఎంచిన ఎరువు యజమాని పొదము అన్నారు. తరచు పైరు పెట్టిన పొలాలు చూచుకుంటూ కలుపుతీత ఉత్తర కృషివట్ట శ్రద్ధ వహిస్తే పునాస కూడా పుష్కలంగానే వుండుతుంది.

కోస్తా జిల్లాలో వరి పైరుకు రసాయనిక ఎరువులు

కోస్తా ప్రాంతంలో వరి ఊడ్పులకు ముందు అనుము పెంచి పదడన్నిపట్టుగా వుంటే ఎకరానికి 20 పౌనుల నత్రజని 20 పౌనుల ఫాస్ఫేటు 20 పౌనుల పొటాషుపాలు. వీటిని అభివృద్ధిచేయడానికై ఎకరానికు 100 పౌనుల అమోనియం సల్ఫేటు 125 పౌనుల సూపర్ ఫాస్ఫేటు 34 పౌనుల మ్యూరియేట్ ఆఫ్ పొటాషు వెయ్యాలి. పచ్చి ఆకు ఎరువు పెరు పిడిపెంచివుండినట్లయితే 60 పౌనుల నత్రజని 10 పౌనుల ఫాస్ఫేటు 20 పౌనుల పొటాషు పాలు— వీటి బదులుకై ఎకరానికు 200 పౌనుల అమోనియం సల్ఫేటు 125 పౌనుల సూపర్ ఫాస్ఫేటు 34 పౌనుల మ్యూరియేట్ ఆఫ్ పొటాషు వేయవలసి వుంటుంది.

వరి తెగుళ్ళ నివారణ

వరి తెలు ఊడ్చినవిమ్మట మామూలిస్తే లేదా మెప్పుచేమ్ము తెగులు రావచ్చు ఈ పురుగు కాండ గగ్గాలో వర్షిస్తే తొలి తెగులు మొక్కలపాడి క్రమంగా ఎండిపోతుంది. ఈ పురుగు కాండములో వర్షిస్తే దీని తర్వాత ముందు నల్లటి ఎక్కువ ఉపయోగం వుండదు. పురుగు రాక పూర్వమే మందువల్ల నివారణ తెయ్యాలి. ఈ చీడ వరిపైరు వంద రాజాధిపత్యంలో వుంది. ఇ మన మొదటి పిరుకు కోటాను వేయుటకు ముందే ఆకుపై పెన్న పెట్టి కాకుండా 20 శాతం ఎకరానికి 10-12 పౌన్సులు చల్లి అరికట్టాలి. అవసరమైతే మరి వారి రోజులకు రెండవ సారి చల్లవలసి వస్తుంది. ఒక్కొక్క పారి చల్లడానికి కనీసం గుమారురూ 8/- లు అరుగుతాయి.

జనము పద్ధతి ప్రకారం వరి పొగు దేస్తూవుంటే జపాన్ లీడర్ తో కలుపు తీయడం మంచిది. దానివల్ల మొక్కల వేళ్ళకు గాలికగలడమేగాక అకుతలము మట్టిలో కలుపబడి కుళ్ళి ఎరువుగా మారుతాయి. అధికఫలసాయం వస్తుంది.

రిడర్ ఉపయోగించుటకు ముందు నత్రజని పొలంలో వేస్తే అది మట్టిలో కలిపి మొక్కల వేళ్ళకు సులభంగా అందుతుంది.

వరి పైరుకు పట్టు తెగుళ్ళలో వల్లపురుగు కాండము తొలుచు పురుగు ముఖ్యమైనవి. 10 శాతం గెమాక్సాన్ పొడుగు ఎకరాకు 10 నుండి 15 పౌనుల వరకు కొట్టితే వల్లపురుగు నుంచి పైరును కాపాడవచ్చు. అగ్గి తెగులుకు లోరో మిశ్రమం లేదా పెరి బాక్సు బాగాలి. తెగులువచ్చిన వెంటనే స్థానిక వ్యవసాయోద్యోగులకు తెలుపడం అవసరం. వారు తగు సహాయం చేస్తారు.

మిరప నాట్లు

తక్కువగా వర్షం కురిపేట్ల ఎండు మిర్చి కొరకు ఈనెలలో నే మిరపనాట్లు వేయబడుతాయి 6 నుండి 8 వారములవరకు పెంచినపాయి బాగా పాటుకొని ఎక్కువవంట యిస్తుంది. ఇదివలోపలే నీరివాటాలి. వాటి ముందు ఒక గ్యాలను నీళ్ళలో ఒకపౌన్సు గెమాక్సాన్ వేసి ఆపిటలో వారు మ ముంచి నాటితే మంచిది. వారు పాటుటకు కారణరోగాలు ముందు వారు మల కోయుటవల్ల మొక్కలు కాండము గట్టి పారి త్వరగా పాటుకుంటాయి. పక్కన చిగుళ్ళుగూడా మొలకెత్తి వాటివంతనే మొక్క గుబురుగా పెరుగుతుంది. ముందుగా తెగులుకు కారణమైన తిప్పపురుగులు లేక చిగుళ్ళను అంటి పెట్టుకొని వుంటాయిగనక తలలోపల వెంటనే ఆని నిర్మూలించి వడగలవు

మొక్కలు నాటిన వారాలకు ఒకసారి గొప్పు ప్రక్కకు తవ్వి కలుపుతీసి మొక్కలను మొదటి నుటి తోయాలి. గొప్పు త్రవ్వడానికి ఇదులు బాగలిగాని. గుంటకగాని తొలి పైపాటు చేయవచ్చు. ఈ పని నాటిన రోజులలోగానే జరిగితే తర్వాత సాధ్యపడదు.

మల్లె పట్టని తొన్న రకము

మన దేశంలో మల్లె వల్ల తొన్న పైరుకు లాభా సమం కలుగుతూవుంది. మల్లె తొన్న నళ్ళకు అటుకొని తొన్న మొక్క నుండి ఎక్కువ ఎకరాన్ని పెరిగి జీవిస్తూ వుంటుంది. మల్లె రకం 20 యేండ్లవరకూ మొలకెత్తే కలిగి వుంటుంది. దీని వాడను తొన్నకు 10% అను మేలుకావు తొన్న ఎండిపోయిందంటే ఊరుము తొన్న పెరుగుతుంది. ఎక్కువ వర్షాలలో కూడా తట్టుకొని కలిగి ఎలికమివ్వగలదు. బాష్ట్ర వ్యవసాయాలు ఈ రకాన్ని అభివృద్ధిచేసి రైతులకు అలవాటు చేస్తూవుంది. ఇది తెరుకువచ్చ తొన్న రకానికి చెందినది. దీనిదంటు తీపిరసం కలిగి వుంటుంది. కంకి గట్టిగా వుంటుంది. గింజ పసుపు పచ్చ రంగులో వుంటుంది. ఎకరా వంట దిగుబడి సగటున 700 పౌనులు. మల్లె పెడద లేకుండా వుండా లనుకునే రైతులు ఈ కొత్తరకం తొన్నను సాగుచేయవచ్చు

పనుపు పైరు

ఈ నెలలో వర్షాలు ఎక్కువ కనుక జనకతీతశాలువలు లోతు తెయ్యాలి. ఇది లంబాడి తెగులు పోకే కాలము. మచ్చలు ఆకులపై రాకముందే 1 శాతం బోరు మిశ్రమంతో పిచికారీ కొట్టాలి. వాతావరణం పొడిగా వున్నప్పుడే ఈ మందు చల్లాలి. లేక పోతే పెద్దగా ప్రయోజనం ఉండదు. అనకాలాన్ని బట్టి తోటలో కలుపు తీయాలి. కరగ్రి పాగలితో పైపాటు చెయ్యాలి. తోట పెరుగుదలను బట్టి పసుపు కుండే ధరను బట్టి రెండవ సారిగా ఎరువు వేయాలి. ఎకరానికి ఒక క్వింటాలే [100 కిలో గ్రాములు] అమోనియం సల్ఫేటు రెండు క్వింటాల్సు పేరుసెనగ పిండి కలిపి మొక్కల మొదట వేసి పైపాటు జేసి వర్షం లేకపోతే నీరు కట్టాలి.

చెరకుతోటలు

నీలువనీరు తీసివేయాలి. అలస్యంగా నాటిన తోటలను జడచుట్టు వద్దతితో నిలగట్టాలి. ఈ నెలలో పిల్చెపిలకలను తీసివెయ్యాలి.

కొబ్బరితోటలు

అలస్యంగా చల్లిన జనము ఇతర దీర్ఘకాల పంటలు పచ్చి రొట్ట పైరులను పడదు కాబట్టి. పచ్చి రొట్టపోగు తెసి చెట్లకు తగిన్నవ జోడులలో వేయాలి. పెంద్రియపు చెరువులు గాని లేక రసాయనిక ఎరువులుగాని వేయాలి. తోటను దున్నాలి.

పొగాకు సాగు

ఆగస్టులో పోసిన పొగాకారు మళ్ళకు మొక్కల పెరుగుదలను వృద్ధి చేయుటకు చదరపు గజానికి 1 1/4 తులాల అమోనియం సల్ఫేటును ఒకసారి తోట పోతకు అవసరమైన నీటిలోగల భాగంలో కలిపి చల్లి ఆకులపై పడ అమోనియం సల్ఫేటును కడిగి వేయుటకు మిగిలిన నీ భాగం నీటిని తరువాత చలాలి. నారు పెరికి వెయుతకు వర్షిపాలు పెరుగుదలను వృద్ధి చేయుటకు పై పిచికారీ ఎరువు వేయాలి.

మొలకలు వచ్చినప్పటి నుంచి ఒక నెల వరకు వారానికొకసారు తోరుమిశ్రమం లేదా పెరి బాక్సు చల్లి తే మాగుడు తగులు పట్టకుండా వుంటుంది. తోరో [దావకం తయారుచేసే పద్ధతి ఇదే ఒక పౌను కాగా మారిన మైలుతుత్తుము 20 గ్యాలనుల నీటిలో కలుపండి. ఇందుకు లోహపాత్రలు ఉపయోగించ కూడదు. మట్టి పాత్రలే వాడాలి. మరొక మట్టి పాత్రలో అన్నుడే కాల్చిన ఒక పౌను మన్ను ము ను రీ గ్యాలనుల నీటిలో బాగా కలపాలి. మైలుతుత్తం కాస్త కరగి తరువాత మిగిలిన నీటిలో కలిపి మరి కొంత సేపు కదపాలి. తరువాత నీ మిశ్రమాన్ని వడపోసి ఆ నీటిలో కలపాలి. తువ్వు పటిక దాను నొక్కడానికి చేసిన మందులో అర శేరు మిశ్రమం వుంచి చూస్తే రాకు మీద తువ్వుపట్టితే ఆ మందుకు మరి కొంచం సున్నం నీరు కలపాలి. నూరు చదరపు అడుగుల నీరు మడికి సుమారు రీ గ్యాలనుల దోరో [దావకం చల్లితే చాలు.

పెరి వాక్సు పొడి రూపంలో ప్యాకెటులో దొరుకు తుంది. మొదట కొంచెం నీటిలో అరిపాము పెరి వాక్సు కలిపి ముద్దగా తయారు చేయండి తర్వాత 10 లీటర్ల వాయిలు డబ్బాలు మందు తయారగుటకు సరిపడ్యే నీరు అందులో చేర్చండి.

పిశాచాలవు తెగులు అంటకుండుటకై కలుపుతీసే ముందు కూలిలు వారిచేతులను నీళ్ళనీళ్ళలో కడుక్కొనటం మంచిది వారు మడినుంచి వచ్చుకూడికి గొంగళిపురుగులు చేరకుండా వుండడానికై వారు వెంచుట కొకరోజు ముందు మడిలో డి. డి. టి. చల్లాలి.

నాట్లువేసే పొలంలో ఎకరాకు ఎరువులై ఏరికి వా పెరుగుపేసి వుంటే దాన్ని ఈనెలలోనే పడగొట్టి దున్నాలి. ఇట్టి పైరులను పూతపూయక ముందే పడగొట్టి వేలలో కలయదున్నడం మంచిది.

మూడవ ప్రెసిడెంట్ జెట్ విమానం మొదటి ఆకాశయానం

లండన్ సెప్టెంబర్ 2

మూడవ దేవాధిపతి జెట్ విమానం మొదటి ఆకాశయానం జయప్రదంగా జరిగినది. ఇంతకుపూర్వం నిర్మించిన రెండు ప్రెసిడెంట్ విమానాలతో కలిసి ఇదికూడా పరీక్షలలోని 1968 లో ఆకాశయానాలను జరుపుతూ పోకరికి కలిగి అనియేనుకు వంస్థ ప్రకటించినది ఆన్ స్థ శాఖ ఉపాధిపతి లండ్ ఎయిర్ క్రాఫ్.

ప్రెసిడెంట్ విమానమునకు రోల్స్ రాయిస్ స్పెయ్ రోల్—జెట్ ఇంజన్లను మూడింటిని అమర్చినారు ఇటువంటి విమానాలు 24 తయారుచేసి ఇవ్వ వలసినదిగా బ్రిటిష్ యూరోపియన్ ఎయిర్వేస్ సంస్థ కోరినది. అవసరపడితే దీంలో 18 కొంటున్నది. కువైట్ ఎయిర్వేస్ 2 విమానాలకు ఆర్డరుకిచ్చి అవసరపడితే మరొక విమానం తీసుకుంటున్నది.

మొదటి ప్రెసిడెంట్ విమానం ఆనవరి 9 వ తారీకు తెలిసినది రెండవ ప్రెసిడెంట్ మే 20వ తారీకు తెలిసినది.

పంచాంగం

సోమవారం

3-9-1962

శ్రీ శుభకృత్సు దక్షిణ భాద్రపద శుద్ధదశమి సాయంకాలం 6-19 వరకు-ఆ తర్వాత రాత్రి 9-16 వరకు వర్జ్యం రాత్రి 8-31 మొ 9-16 వరకు దశమితిథి.

[వినాయకచవితి]

వ్యాపారములకు:- వెండిబంగారాలు నిలవడ ప్రతిమాలు తేజి మూలెదిమ్ములు విడుదుడుకులుగా ఉండును. మిర్చి. మసాలా పదుకులు తెలి

రైతులకు:- ఎరువులు తోడుటకు, రాయాలు కొనుటకు మంచిది. మాతవ ప్రారంభములకు ప్రతికూలము.

మంచిచెడలు:- వృత్తి వ్యాపారాలకు బంధుమిత్రులతో సంప్రదింపులకు పార్టీలు. మీటింగులలో పాల్గొనుటకు దేవతా కార్యాలకు, విహారాలకు యంత్రములు కొనుటకు. మాతవశాంట్రాస్టులకు అగ్రిమెంట్లకు అనుకూలము

అదృష్టసంఖ్యలు:- 3-9. 8

సర్వస్వం దోచుకొని గెంటివేత

అక్కత్యాలకు గురయిన మొజాంబిక్ నుంచి వచ్చిన భారతీయుల విషాదగాథ

బొంబాయి సెప్టెంబరు 2 [పి.టి.ఐ.]

మొజాంబిక్ నుంచి 103 మంది గల భారతీయ జట్టుతో బ్రిటిష్ నౌక యస్. యస్. "రంపాలా" నేటి ఉదయం ఇక్కడకు చేరింది.

గోవా విమోచనవలికంగా మొజాంబిక్ నుంచి బహిష్కృతమైన ఈ భారతీయ ద్వితీయ జట్టులో బయలుదేరే ముందు 104 మంది ఉన్నారని, వారి మధ్యలో ఒకరు మరణించారని నౌకా సంపేమాధికారి తెలిపారు

ఈస్వదేశగమనులు ప్రతి జాతివిధులతో ప్రవర్తిస్తూ పోర్చుగీసు అధికారులు భారతీయులను పూర్తిగా దోపిడీచేసి తమ సర్వస్వాన్ని అపహరించారనీ తద్వారా తమ వాగ్దానాలకే భంగం కలిగించుకున్నారనీ అన్నారు.

తమలో చాలా మంది మొజాంబిక్ లోకేళ్ళిన్నింటి అక్కడే పెరిగామనీ భారతదేశానికి రావటం ఇదే ప్రథమ మనీ వారు అన్నారు. బయ్యు పిల్లలపాటు తాము నిర్బంధంలో ఉన్నామనీ వారు తెలియజేశారు. ఈ నిర్బంధ శిబిరాలలో ఉండగా పోర్చుగీసు అధికారులు పెక్కు దారుణ కృత్యాలు చేశారనీ ఈ జట్టులోని మహిళలు తమ విషాదగాథను వివరించారు. మహిళల సమూహాలలో విచారం. నిరుత్సాహం నెలకొనివుంది.

పోర్ బందర్ నుంచి వచ్చిన 68 వృద్ధ వ్యాపారి అలీమహమ్మద్ ఖాన్ మాట్లాడుతూ మొజాంబిక్ రాజధాని అయిన లారెంకో మార్క్యూస్‌లోనే తాను నివసించానని తెలిపారు. వృద్ధ వ్యాపారంలో తాను గడించి నిల్వ చేసుకొన్నదంతా తాను కోల్పోయానని ఆయన అన్నారు.

రష్యాలో సినీమా విశ్వవిద్యాలయం

మాస్కో సెప్టెంబర్ 2

సోవియట్ దేశంలో ప్రథమ సినీమా విశ్వవిద్యాలయం వెలకొల్పబడి సినిమా ద్వారా విజ్ఞానాన్ని యిస్తున్నది. "మ్యూజిక్ [ప్రకృతి" "శాస్త్ర విజ్ఞానం. ఇంజినీరింగు" "కళలు సాహిత్యం" "కెమెరాతో [ప్రపంచం" అనే వాటిగు శాఖలున్నాయి. అభివృద్ధి విద్యాలయంలో వీటిలో డాక్యుమెంటరీ చిత్రాలు సులభ విజ్ఞాన చిత్రాలు ప్రదర్శించ బడతాయి. ఆయా శాఖలలో ఆయా విషయాలకు సంబంధించిన చలనచిత్రాలు ప్రదర్శించబడతాయి. కెమెరాతో [ప్రపంచం" అనే శాఖలో వివిధ దేశాల ప్రజల జీవితాన్ని తెలిపే చిత్రాలు ప్రదర్శించ బడతాయి.

మాటగు శాఖలలోనూ వారానికొక సారి కాసులుంటాయి. గడచిన తొలి సంవత్సరంలో 9 నెలల్లో మొత్తం 82 సమావేశాలు (క్లాసులు) జరిగాయి. వీటికి 20 000 మందికి పైగా ప్రజలు వచ్చారు.

కార్మికులు, ఆఫీసు ఉద్యోగులు శాస్త్రజ్ఞులు విద్యార్థులు సైనికులు అంతా యీ విశ్వవిద్యాలయంలో చేరవచ్చును

మలయాలో వలీనానికి సింగపూర్ ప్రజల ఆమోదముద్ర

శనివారంనాటి జనవాక్యసేకరణ ఫలితంపై అధికార ప్రకటన

సింగపూర్, సెప్టెంబర్ 2 (ఎ. యస్ పి)

స్వాధీనదేశమైన మలయాలో వలీనం కావాలనే ప్రభుత్వ పథకానికి గత శనివారంనాడు జరిపిన జనవాక్య సేకరణలో సింగపూర్ ప్రజలు అత్యధిక సంఖ్యలో తమ ఆమోదాన్ని తెలిపారు.

జనవాక్య సేకరణ ఫలితాన్ని వేడుకోదయం ఇక్కడ అధికారికంగా ప్రకటించారు.

పెదరల్ వ్యవస్థలోని రాష్ట్రంపలె సింగపూర్ కు స్వయం పాలనాధికారం ఉండాలనే ప్రతిపాదనకు కూడా దేశంలో ప్రథమ వర్యాయంగా జరిగిన జనవాక్య సేకరణలో ప్రజలు తమ ఆమోదం తెలిపారు.

జనవాక్య సేకరణ సుందరంగా మూడు ప్రశ్నాపత్రాలు పేర్కొన్నారు. మలయాలో విలీనమై కార్మిక విద్యా విషయాలలో మాత్రం స్వయం నిర్ణయాధికారాన్ని కేంద్ర పార్లమెంటులో పరిమిత ప్రాతినిధ్యానికి అంగీకరించాలి.

శేషరతుగా మలయాలో విలీనమై పెనాంగ్ లో ఒక రాష్ట్రంగా ఉండడం మలేసియా సమాఖ్యలో చేరమన్న సారవాక్ ఉత్తర బోర్నియో [బ్రూనీ

కొరియా సాంస్కృతిక ప్రతినిధివర్గం రాక

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1

కొరియా రిపబ్లిక్ నుంచి సాంస్కృతిక సహాయక ప్రతినిధివర్గం ఒకటి సెప్టెంబరు 1వ తేదీన ఢిల్లీ చేరుకుంటుంది. విరు ఇండియాలో వారుత్సవ అతిథులుగా ఆరురోజులపాటు ఉంటారు.

ప్రతినిధివర్గానికి థాయ్‌లాండ్‌లోని కొరియా రాయబారి శ్రీ యూబెహుంగ్ నాయకత్వం వహిస్తారు. ప్రతినిధి వర్గంలో 7గురు సభ్యులున్నారు.

అమెరికా అణ్వస్త్రపరీక్ష ఫలితంగా రేడియో ధార్మికశక్తి అధిక్యత

వాషింగ్‌టన్, సెప్టెంబర్ 2 ఎ.పి

మూడు ఉపగ్రహాల నుంచి వివరాలు ప్రసారాలను చేదించిన గతజూలై 19వ తేదీ అమెరికా జరిపిన అణ్వస్త్ర పరీక్ష ఫలితంగా విస్తృత కొత్త రేడియో ధార్మికవలయం ఏర్పడ్డ దానికంటే తీవ్రంగా వున్నదని చాలా నిశ్చయంగా అది అటవే వుండవచ్చునని అమెరికా నిన్న వెల్లడించింది.

అయితే దీనివల్ల మానవులు రోదసీలోకి పంపే ప్రయోగాలకు అపాయం కలిగదనీ, కొత్త చెలిస్టార్ ఉపగ్రహానికి దీనివల్ల నష్టంకలిగినట్లు లేదనీ అణుశక్తి సంఘం, రక్షణ శాఖ తెలిపిన సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

రేడియో ధార్మికశక్తి అధిక్యంవల్ల మూడు ఉపగ్రహాల వసారశక్తి తగ్గినట్లు అణుశక్తి సంఘం యిదివంలో తెలియచేసింది. కాని ప్రసారాలు పూర్తిగా చేదితమైనట్లు నిన్నటి ప్రకటనలో తొలిసారిగా ప్రకటించారు.

కామన్ వెల్తు ప్రధానుల సమావేశానికి చెడ్డిజగన్ పయనం

జార్జిటౌన్ సెప్టెంబరు 2

కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో పాల్గొనే నిమిత్తం బ్రిటిష్ గయానా ప్రధాని డా॥ చెడిజగన్ వచ్చే బుధవారంనాడు ఇక్కడనుంచి లండన్‌కు బయలుదేరనున్నారు.

నేడు తన ప్రయాణ విషయాన్ని విలేకరులు గోష్ఠిలో ప్రకటిస్తూ ప్రధానుల సమావేశానికి ముందే కామన్వెల్తు వ్యవహారాల బ్రిటిష్ మంత్రి కాండిస్‌తో సంభాషించమన్నట్టు ఆయన పేర్కొన్నార

స్వల్పాదాయవర్గాలకు గృహనిర్మాణపథకాలు

అమలు పరచడానికి మునిసిపాలిటీలకు ఉత్తర్వులు జారీచేసినట్టు మంత్రి ప్రకటన

విజయవాడ సెప్టెంబర్ 2 పి. టి ఐ.

రాష్ట్రంలో గల మునిసిపాలిటీ లన్నిటికీ తమ ఆధీనపు ప్రాంతాలలో మధ్య తరహా అల్పదాయ వర్గాలకు గృహ నిర్మాణ పథకాలను అమలు పరచడానికి తాము ఉత్తర్వులు జారీచేసినట్లు మునిసిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య ఇక్కడ పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

మునిసిపాలిటీలకు గృహ నిర్మాణ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం రుణాలను గ్రాంట్లను మంజూరు చేస్తుందని మంత్రి తెలిపారు.

మురికి పేటల నిర్మూలన కార్యక్రమాన్ని గురించి చెప్పుతూ మురికి పేటలో నివసిస్తున్న వారికి ఇళ్ళస్థలాలు చూపే కార్యక్రమం అంత విజయవంతం కాలేదని కాంట్రాక్టు పద్ధతిలో కేంద్ర వారికి కాలనీలు నిర్మాణం చేయాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నదని మంత్రి అన్నారు. ప్రయోగ పద్ధతిపై నల్గొండ నగరంలో ఇలాంటి కాలనీ ఒకటి నిర్మాణంలో వుందనీ మూడు ఎకరాల స్థలంలో 142 ఇళ్ళు కడుతున్నారని యింటికి 1500 రూ.లు వ్యయం కాగలదని మంత్రి అన్నారు.

జాతీయ సమైక్యత ప్రజా ఉద్యమంగా రూపొందాలి

బొంబాయి ముఖ్యమంత్రి చవాన్ ఉద్ఘాటన

మదరాసు, సెప్టెంబరు 2 పి.టి.ఐ.

జాతీయ ఐక్యత విస్తృత ప్రజా ఉద్యమంగా రూపొందాలని నేడు దేశంలో అదే ప్రజల జీవన బాట కావాలని మహారాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడిక్కడ అభిభాషించారు. జాతీ ఐక్యత కొన్ని రాజకీయ సంఘాలు కానీ లేక కమిటీల నివేదికలవల్ల కానీ సాధ్యం కాదని కూడా శ్రీ చవాన్ అన్నారు.

జాతీయ సమైక్యత ప్రాంతాలకు సంఘాల మండలి సభ్యుడైన శ్రీ చవాన్ ట్రిప్లికేన్ సాంస్కృతిక సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ ఈ విషయాన్ని వివరించారు.

ప్రాంతీయ భాషలు వేరయి నంత మాత్రాన అమూలాగ్రం ప్రజలకు ఒకరికొకరికి సంబంధం లేదని భావించటం పొరపాటని కూడా శ్రీ చవాన్ అన్నారు.

లావోసు కలహ ప్రేరణకు అమెరికాయత్నం

చైనా విదేశాంగ మంత్రి ఆరోపణ

హాంగ్ కాంగ్ సెప్టెంబర్ 2 రాయిటర్

పాటవ పరీక్షల నిషేధాన్ని గురించి నిరాయుధీకరణ మహా సభకు అమెరికా సమర్పించిన ప్రతిపాదనను చైనా విదేశాంగ మంత్రి మార్షల్ చెన్ యీ ఖండించారని నవ చైనా వార్తా సంస్థ నేడిక్కడ ప్రకటించింది.

ఒక వైపున అణుయుద్ధానికి సన్నాహాలు చేయటం మరొక వైపున శాంతి పుష్పాల ద్వారా లొంగదీసుకోవాలని అమెరికా చేసిన ఈ ముసాయిదా ఒప్పందాలు. ఒకపాకు మాత్రమేనని ఆయన విమర్శించారు.

ఉత్తర వియత్నాం దౌత్య ప్రతినిధి కార్యాలయం ఏర్పాటు చేసిన ఒక విందులో పసంగిస్తూ లావోస్‌లో తిరిగి యుద్ధజ్వాలలను లేవటానికి యత్నించే తమ అనుకూల బలాలకు అమెరికా మద్దతు యిస్తున్నదని కూడా చెన్ యీ ఆరోపించారు.

లూసియానా రాష్ట్రంలో క్లూక్లక్స్‌క్లాన్ దౌష్ట్యాలు

టాలూలా (లూసియానా) సెప్టెంబర్ 2 రాయిటర్

పాఠశాలలో వర్ణ వివక్షత కు వ్యతిరేకంగా ప్రభుత్వం స్వస్తి చెప్పటంవల్ల నిరసనగా శ్వేతజాతి దురహంకార సంస్థ క్లుక్లక్స్ క్లాన్ నిన్న రాత్రి లూసియానా అంతటా నిలువలను తగులబెట్టింది.

పత్రికా వార్తలలో స్కూళ్ళన్నిటిని తిరిగి తెరుచుకున్నారు జాతి వివక్షతను పాటించని పాఠశాలకు వ్యతిరేకంగా ఈరకపు దుష్కృత్యాలకు తలపడవద్దు.

రాష్ట్ర రాజధాని నగరం ప్రధాన మైదానంలో నిన్న రాత్రి కాన్ కుచేందిన గుడ్డలు ఎదుఅడుగుల చిత్రం ఉన్న ఒక నిలువను దగ్ధంచేశారు. పక్కనవున్న పొలంలో ఈలాంటి చర్యలే జరిగినట్టు వార్తలు వచ్చాయి.



గత సంవత్సరం ప్రణాళికోత్సవాల సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి గత గురువారంనాడు రాష్ట్ర సమాచారశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు బహుమతులను ప్రదానం చేసినప్పటి దృశ్యం

ప్రైవేటు రంగలో పవర్ స్టేషన్ల స్థాపనకు ప్రభుత్వ విముఖత

కోయంబత్తూరు, సెప్టెంబరు 2 [యు. యన్. ఐ]

ప్రైవేటు రంగంలో థెర్మల్ విద్యుచ్ఛక్తి ప్లాంటును నెలకొల్పేందుకు అనుమతించే ప్రతిపాదన లేదని కేంద్ర ప్లానింగ్, కార్మిక శాఖల మంత్రి శ్రీ జి. యల్. నందా నేడు ఇక్కడ అన్నారు.

ప్రైవేటు రంగంలో థెర్మల్ స్టేషన్ స్థాపనకు అనుమతించ కూడదనే ప్రధాన సిద్ధాంతాన్ని ప్రణాళికా సంఘం అనుసరిస్తున్నప్పటికీ ఈ సిద్ధాంతాన్ని నడలించ కుండా కఠినంగా అమలు పరుస్తుందని అర్థం కాదని. జాతి కి మేలుకలుగుతుందని భావించే పక్షంలో థెర్మల్ విద్యుచ్ఛక్తి ఉత్పాదక యంత్ర స్థాపన విషయంలో వచ్చిన ప్రతిపాదనలోని మంచి, చెడులను పరిశీలిస్తుందని శ్రీ నందా అన్నారు.

విద్యుచ్ఛక్తిని దేశంలోని రాష్ట్రాలన్నిటికి సమంగా పరఫరా చేసేందుకు రాష్ట్రాలన్నిటిని కలుపుతూ ఒక సాధారణ జాతీయ గ్రిడ్ సిస్టమ్ దేశసమంతటికి ఉండటం ఎంతో మంచిదని ఆయన అన్నారు.

విదేశాలకు అమెరికా సహాయం

ప్రపంచ నిర్మాణ కాంక్షి ప్రేరణ అని డాక్టర్ సైమన్ ప్రవచనం

పాట్నా సెప్టెంబరు 2

మానవ ప్రపంచాన్ని నిర్మించాలన్న అమెరికన్ల భావితరాల కాంక్ష సృష్టిలో మానవులంతా సమానులే నన్న మౌలిక ఆధారంగా వర్గరహిత సమాజాన్ని ఏర్పాటు చేసుకోవాలన్న భావి గాఢాభిలాష ఇవే అమెరికా విదేశాలకు సహాయం చేయటానికి కారణ భూతమైన పని అమెరికన్ కాన్సల్ జనరల్ డాక్టర్ కామన్ డబ్ల్యు. సైమన్స్ నిన్న పాట్నా రోటరీ క్లబ్బులో ప్రసంగిస్తూ తెల్పారు. అమెరికన్లు దేశంలో వేటిని సాధించ కోరుతున్నారో ప్రపంచంలో కూడా అది సాధించబడాలన్న కోరికే ఈ విదేశ సహాయ కార్యక్రమానికి ప్రేరణ అయిందన్నారాయన.

అమెరికా మొదట్లో వచ్చిన వలస ప్రజలు రాజకీయ మత స్వేచ్ఛకోసం డబ్బు సంపాదించుకొని ఋణాలనుంచి విముక్తి పొందటానికి అనేక కారణాలతో వచ్చారు. ఈకొత్త భూమి అందుకు తగిన ప్రదేశమని భావించి ఇక్కడ మానవుని ఉన్నతానికి దోహదం అవుతుందని అమెరికా సమాజాన్ని కార్యాలయం సహకరించింది.

వైస్ ఛాన్సెలర్ గోవిందరాజులు ఉపన్యసిస్తూ ఇంకా ఇలా అన్నారు: "అమెరికాలో దారిద్ర్యం లేకపోవడం ఎవరికివారు స్వయం కృషిమీద ఆధారపడడం, కష్టించి పనిచేయడం. స్వదేశ విదేశ విషయాలపట్ల ధార్మిక స్వభావం కలిగిఉండడం ఇవి అమెరికాకువెళ్ళిన భారతీయులు చాలా మెచ్చుకుంటారు.

"గతంలో ఈ విషయాలనుగురించి భారతీయులకు సంపూర్ణంగా తెలియదు. ఎందుకంటే, భారతీయులకు అమెరికాతో కాక ఇతర దేశాలతో ఎక్కువ సంపర్కం ఉండేది. అయితే ఆకాలంలో యూరప్‌లోని గొడవలతోనూ ఇంపీరియలిస్టు వాటకంతోను సంబంధం పెటుకోకుండా దూరంగా ఉన్నందుకు వారు సంతోషంగాఉంది.

"ఇంపీరియలిస్టులు సామ్రాజ్య విస్తరణ సంపదలను తమ దేశంలోని కొలది మంది స్వాధీనం చేసి వారు ఉన్నత జీవన ప్రమాణం కలిగి ఉండేటట్టు చేసేవారు. అమెరికా ఆ విధంగా కాక, కష్టపడి పని చేసి గట్టి స్వయం కృషి చేసి తనపై తాను ఆధారపడి తద్వారా దేశంలో అందరికి చక్కని జీవన ప్రమాణాన్ని సాధించుకోగలిగింది".

శ్రీ కెన్నెడీ పెజీన్ ఉపన్యసిస్తూ ఇలా అన్నారు,

"శాంతిని పోషించి మానవకోటి జీవించి ఉండాలంటే వివిధ దేశాల మధ్య సద్భావం పొసగడం ఈ రోజులలో ముఖ్యమైనదేనంత అవసరం

ఈ వాదు అంతర్జాతీయ వ్యవహారాలలో అత్యంత ముఖ్య పాత్ర వహిస్తున్న ఇండియా అమెరికాలు తమ ఉభయ దేశాలకు సమానంగా ఉన్న విషయాలలో సహకరించుకొని అవి రెండూ అనుభవిస్తున్న అమూల్య విషయాలను పోషించుకోవడం అత్యంత ముఖ్యం.

తమతమ హోదాలు సమానమైనవని భావించుకొని పరస్పరవిశ్వాసం ద్వారా సమాన లక్ష్యాలభాగస్వాములవుతూ రెండుదేశాల ప్రజలు కృషి చేస్తుంటే వారి మధ్య సౌజన్య సద్భావాలు నిలకొంటాయని శ్రీ పెజీన్ చెప్పారు. అమెరికన్ సాంస్కృతిక వారోత్సవం వంటి కార్యక్రమాలు వల్ల అమెరికన్ ధోరణులు, విధానాలు చక్కగా గ్రహింపు కాగలవు: వాటి వల్ల అమెరికన్ జీవిత రీతి గురించి ఇంకా తెలుసుకోవాలనే ఆసక్తి అని అన్నారు.

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటి ఇచ్చిన అతిథ్యానికి కార్యక్రమాలలో అతి ఉత్సాహంతో పాల్గొన్నందుకు శ్రీ పెజీన్ అభినందనలు తెల్పారు. ఇటువంటి అవకాశాలు ఇంకా పొయ్యగా కలగాలని కోరుకున్నానన్నారు. "భారత ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం ప్రత్యేకంగా గర్వించదగిన విషయమని భావిస్తున్నాను" అన్నారు శ్రీ పెజీన్.

యూనివర్సిటీలోని గొప్ప అవకాశాలను విద్యార్థులు చేయగా వినియోగించుకోవాలనీ "పాండిత్య సంప్రదాయానికి బౌద్ధిక స్వేచ్ఛకు విజయ సాధనకు అమూల్య శాశ్వత విషయాలవట్ల గౌరవభావానికి ఈ యూనివర్సిటి నిదర్శనం అనే పేరు సంపాదించాలి" అని ఆయన విద్యార్థులను ఉద్బోధించారు.

అమెరికా సమాచార కార్యాలయం కాలూకు శ్రీ దోబాల్ ఇ. మాథెస్ అభివందనాలతో సభ ముగిసింది.

ఇండస్ట్రియల్ ట్యుబ్యునల్‌కు తెనాలి బీడీ కార్మికుల వివాదం

హైదరాబాదు సెప్టెంబర్ 2 ఎ.ఎన్.ఎస్

తెనాలి ఎండుగ సెలవు రోజుల విషయమై తెనాలిలో మూడు బీడీ ఫ్యాక్టరీల కార్మికులకు యజమానులకు మధ్య ఏర్పడిన కార్మిక వివాదాన్ని హైదరాబాదు ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ కు నివేదించారు.

బీహార్ కాంగ్రెస్ కమిటీల ఎన్నికలు

వాయిదా వేయాలని క్రమశిక్షణా సంఘం సిఫార్సు

న్యూఢిల్లీ సెప్టెంబర్ 2 యు ఎన్ ఐ.

బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ లోని వివిధ కమిటీలకు జరిగే ఎన్నికలను వాయిదా వేయాలన్నదని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ డి. సంజీవయ్యకు గుప్తపత్రిక కాంగ్రెస్ క్రమశిక్షణాచార్య సంఘం సిఫార్సు చేసింది.

గత జనరల్ ఎన్నికలలో కొంత మంది కాంగ్రెస్ వారుల క్రమశిక్షణా రాహిత్యంపై శ్రీ కె. సంజీవయ్య శ్రీ విద్యాలంకార్ల నివేదికను పరిశీలించిన మీదట పై సంఘం ఈ సూచన చేసింది అని ఎ. ఐ. ఎ. ఎ. ప్రతినిధి ఒకరు తెలిపారు.

ఈ కాంగ్రెస్ కమిటీల ఎన్నికలు వచ్చే డిసెంబరులో జరపాలని నిర్ణయించారు, కాంగ్రెస్ సభ్యత్వపు జాబితాను జాగ్రత్తగా పరిశీలించిన పిదప ఎ. ఐ. ఎ. ఎ. వర్కింగ్ కమిటీ ఈ ఎన్నికలు సమ్మతి పాతంగా జరుగగలవని ఆ ప్రతినిధి వెల్లడించారు.

రాష్ట్రంలోని కాంగ్రెస్ సభ్యుల పోటర్ల జాబితాను క్రమంగా తయారు చేసే ప్రయత్నాలు చేయాలని ఈ జాబితా తయారుకాన అనంతరమే ఎన్నికలు జరగాలని కూడా క్రమశిక్షణాచార్య సంఘం ఎ. ఐ. ఎ. ఎ. సిఫార్సుచేసింది అని ప్రతినిధి తెలిపారు.

సమోరుపు సన్నాహాలు లక్ష్యమైన వెంటనే సభ్యులపేర్ల పరిశీలనా కార్యక్రమం ప్రారంభ మవుతుందనీ ఎన్నికల తేదీ జాబితా పరిశీలన అనంతరం వెల్లడి చేయగలరని కూడా ఆ ప్రతినిధి అన్నారు.

బీహార్ కాంగ్రెస్ పార్టీలో ముఖ్యతత్వం బాగా జీర్ణించి పోయిందని అందువల్లనే ఎవరికివారు తమ పరాన్ని బలపరిచేందుకై దొంగసభ్యత్వాలను సృష్టిస్తున్నారని శ్రీ సంజీవయ్య శ్రీ విద్యాలంకార్ల నివేదికలో వారు తెలిపారని బూటకపు సభ్యత్వాన్ని గురించి ముఖ్యమంత్రి చేసిన ఫిర్యాదులు కూడా దీనిలో చేర్చారని ఆ ప్రతినిధి తెలిపారు.

ఐ. యన్. టి. యు. సి నిర్మాణానికి తోడ్పడాలి

శ్రీ నందా విజ్ఞప్తి

మదురై సెప్టెంబరు 2 పి. టి. ఐ

ఐ. యన్. టి. యు. సి. ద్వారా కార్మికోద్యమాన్ని నిర్మించడం కాంగ్రెస్ పార్టి విధానమని కాంగ్రెస్ కార్యకర్తలు ఐ. యన్. టి. యు. సి కార్మికులకు తోడ్పడాలని కేంద్ర పరిశ్రమల కార్మిక ప్రణాళిక శాఖల మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

మంత్రి కోయంబత్తూరు నుండి నేడు ఉదయం యిక్కడికి వచ్చారు. పత్రికా విలేఖరులు ఆయన నివాసం కలుసుకొని యిక్కడ కాంగ్రెస్ నిన్న అధ్యక్షుల్ని మదురై నేషనల్ లేబర్ యూనియన్ అనే సంస్థ నిర్వహిస్తున్న విషయం దృష్టికి తీసుకొని రాగా మంత్రి పై విధంగా అన్నారు.

ఇక్కడ యూనియన్ పరిస్థితి లో పార్టీరంగ మైనదో తనకు తెలియదని శ్రీ నందా అన్నారు.

న్యూసైన్సు కళాశాల విద్యార్థి సంఘ ప్రారంభోత్సవం

హైదరాబాదు సెప్టెంబరు 2 [ఎ. ఎన్. ఎస్]

నిన్న యిక్కడ జరిగిన న్యూసైన్సు కళాశాల విద్యార్థి సంఘ ప్రారంభోత్సవాలకు రాష్ట్ర విద్యా శాఖాధికారి డాక్టర్ వామన్ రావు ముఖ్య అతిథిగా వచ్చారు.

విద్యార్థి సంఘ అధ్యక్షుడు శ్రీ జి. యన్. మేల్కొటె అతిథులకు ఆహ్వానం తెలియ జేశారు.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సుదర్శన నివేదికను చదివారు.

1956 సంవత్సరంలో సుమారు 160 మంది విద్యార్థులతో ప్రారంభ మైన ఈ కళాశాలలో నేడు సుమారు వెయ్యి మంది విద్యార్థులు చదువుతున్నారనియన తమ నివేదికలో తెలియ జేశారు.

కళాశాల అభివృద్ధి కాంక్షించే వారిలో కామకూడాఒకరనిమన కళాశాల పొందే అభివృద్ధిని శ్రద్ధగా పరిశీలిస్తూనేఉన్నామనిరాష్ట్రవిద్యాశాఖాధికారి డాక్టర్ వామన్ రావు తెలియ జేశారు.

కళాశాల ఎదుర్కొంటున్న ఇబ్బందులు కామెరుగుదు మని అవకాశం ఉన్నంత వరకు, వాటిని తొలగించ టానికి తప్పక తగు సహాయం అందించ గలమని కూడా ఆయన అన్నారు.

విద్యార్థి సంఘ కార్యదర్శి శ్రీ టి. యన్. సుధాకర్ కృతజ్ఞతలతో సభ ముంగిసింది.

స్వయంకృషే దారిద్ర్య నిర్మూలనకు మార్గం

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సెలర్ గోవిందరాజులు నాయుడు అభిభాషణ

తిరుపతి సెప్టెంబరు 2

సొంతశక్తిమీద ఆధారపడడం కష్టించి పనిచేయడం ఇవి అమెరికన్ సాంస్కృతిక చిహ్నాలని శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటి వైస్‌ఛాన్సెలర్ ఎస్ గోవిందరాజులు అన్నారు.

యూనివర్సిటి పెవేటు హాలులో జరిగిన అమెరికన్ సాంస్కృతిక వారోత్సవాలకు మొన్న ప్రారంభోపన్యాసం చెస్తూ ఆయన ఈ విషయం చెప్పారు. పశ్చిమ యూనివర్సిటి అధ్యాపకులు విద్యార్థులు స్త్రీ పురుష అధ్యాపకులు వచ్చారు. హాలు క్రిక్కిరిసిపోయింది. మద్రాసులోని అమెరికా సమాచార కార్యాలయం డైరెక్టరు రెస్లో పెజీన్ ఈ సభకు అధ్యక్షత వహించారు. ఈ ఉత్సవం జరగడానికి యూనివర్సిటీతో అమెరికా సమాచార కార్యాలయం సహకరించింది.

వైస్ ఛాన్సెలర్ గోవిందరాజులు ఉపన్యసిస్తూ ఇంకా ఇలా అన్నారు: "అమెరికాలో దారిద్ర్యం లేకపోవడం ఎవరికివారు స్వయం కృషిమీద ఆధారపడడం, కష్టించి పనిచేయడం. స్వదేశ విదేశ విషయాలపట్ల ధార్మిక స్వభావం కలిగిఉండడం ఇవి అమెరికాకువెళ్ళిన భారతీయులు చాలా మెచ్చుకుంటారు.

"గతంలో ఈ విషయాలనుగురించి భారతీయులకు సంపూర్ణంగా తెలియదు. ఎందుకంటే, భారతీయులకు అమెరికాతో కాక ఇతర దేశాలతో ఎక్కువ సంపర్కం ఉండేది. అయితే ఆకాలంలో యూరప్‌లోని గొడవలతోనూ ఇంపీరియలిస్టు వాటకంతోను సంబంధం పెటుకోకుండా దూరంగా ఉన్నందుకు వారు సంతోషంగాఉంది.

"ఇంపీరియలిస్టులు సామ్రాజ్య విస్తరణ సంపదలను తమ దేశంలోని కొలది మంది స్వాధీనం చేసి వారు ఉన్నత జీవన ప్రమాణం కలిగి ఉండేటట్టు చేసేవారు. అమెరికా ఆ విధంగా కాక, కష్టపడి పని చేసి గట్టి స్వయం కృషి చేసి తనపై తాను ఆధారపడి తద్వారా దేశంలో అందరికి చక్కని జీవన ప్రమాణాన్ని సాధించుకోగలిగింది".

శ్రీ కెన్నెడీ పెజీన్ ఉపన్యసిస్తూ ఇలా అన్నారు,

"శాంతిని పోషించి మానవకోటి జీవించి ఉండాలంటే వివిధ దేశాల మధ్య సద్భావం పొసగడం ఈ రోజులలో ముఖ్యమైనదేనంత అవసరం

ఈ వాదు అంతర్జాతీయ వ్యవహారాలలో అత్యంత ముఖ్య పాత్ర వహిస్తున్న ఇండియా అమెరికాలు తమ ఉభయ దేశాలకు సమానంగా ఉన్న విషయాలలో సహకరించుకొని అవి రెండూ అనుభవిస్తున్న అమూల్య విషయాలను పోషించుకోవడం అత్యంత ముఖ్యం.

తమతమ హోదాలు సమానమైనవని భావించుకొని పరస్పరవిశ్వాసం ద్వారా సమాన లక్ష్యాలభాగస్వాములవుతూ రెండుదేశాల ప్రజలు కృషి చేస్తుంటే వారి మధ్య సౌజన్య సద్భావాలు నిలకొంటాయని శ్రీ పెజీన్ చెప్పారు. అమెరికన్ సాంస్కృతిక వారోత్సవం వంటి కార్యక్రమాలు వల్ల అమెరికన్ ధోరణులు, విధానాలు చక్కగా గ్రహింపు కాగలవు: వాటి వల్ల అమెరికన్ జీవిత రీతి గురించి ఇంకా తెలుసుకోవాలనే ఆసక్తి అని అన్నారు.

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటి ఇచ్చిన ఆతిథ్యానికి కార్యక్రమాలలో అతి ఉత్సాహంతో పాల్గొన్నందుకు శ్రీ పెజీన్ అభినందనలు తెల్పారు. ఇటువంటి అవకాశాలు ఇంకా పొయ్యగా కలగాలని కోరుకున్నానన్నారు. "భారత ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం ప్రత్యేకంగా గర్వించదగిన విషయమని భావిస్తున్నాను" అన్నారు శ్రీ పెజీన్.

యూనివర్సిటీలోని గొప్ప అవకాశాలను విద్యార్థులు చేయగా వినియోగించుకోవాలనీ "పాండిత్య సంప్రదాయానికి బౌద్ధిక స్వేచ్ఛకు విజయ సాధనకు అమూల్య శాశ్వత విషయాలపట్ల గౌరవభావానికి ఈ యూనివర్సిటి నిదర్శనం అనే పేరు సంపాదించాలి" అని ఆయన విద్యార్థులను ఉద్బోధించారు.

అమెరికా సమాచార కార్యాలయం కాలూకు శ్రీ దోబాల్ ఇ. మాథెస్ అభివందనాలతో సభ ముగిసింది.

విశ్వవిద్యాలయాలలో కరెస్పాండెన్సు కోర్సులు

ప్రవీణులసంఘం సిఫార్సు

న్యూఢిల్లి సెప్టెంబరు 2

దేశ లో కరెస్పాండెన్సు కోర్సులను కొలిపారిగా ప్రవేశపెట్టి నిర్వహించ మన్నందున ఉన్నత విద్యా ప్రమాణాలను నిలబెట్టటానికి జాగ్రత్తగాను విధానంగా నూ ముందుకుపోవాలని కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ కిందటి సంవత్సరం నాగపూర్‌లో వెలువొప్పిన ప్రవీణుల సంఘం తమ నివేదికలో పేర్కొన్నది. ఈ నివేదిక యిప్పుడే విడుదలయింది విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం అధ్యక్షుడు డాక్టర్ డి. యస్. కొఠారి ఆ సంఘానికి అధ్యక్షుడు.

కరెస్పాండెన్సు కోర్సులనిషయంలో భారతీయులకు అమితవేగం తక్కువనీ గ్రామగదులలో అధ్యాపకులకు విద్యార్థులకు సన్నిహిత సంబంధం యీ పద్ధతిలో లేనందున ఉన్నత విద్యా ప్రమాణాలు సాగించడానికి శ్రద్ధతో కృషి జరగాలనీ ఆ నివేదిక లో సిఫార్సు చేశారు. ఈ పద్ధతిలోనిడిగ్రీ కోర్సులు అందుకు సమానమైన కోర్సులను విశ్వవిద్యాలయాలుమాత్రమే నిర్వహించాలనీ కరెస్పాండెన్సుకోర్సుల నిర్వహణకు ప్రత్యేకసంస్థలను నెలకొల్పడం కాంచనీయం కాదనీ. ప్రస్తుతానికొలివిశ్వవిద్యాలయ డిగ్రీ కోర్సులకే యిని పరిమితమై వుండాలని కూడా సిఫార్సు చేశారు కోర్సుల తయారీ పాఠ్య గ్రంథాల తయారీకి అగ్రశ్రేణి విద్యావేత్తలను అధ్యాపకులను వినియోగించాలని, భారీ రచనా ప్రమాణాలు పెంపొందానికి ఏర్పాటు జరగాలని కూడా ఈ సంఘం సిఫార్సు చేసింది. ప్రస్తుతానికి అర్హుల, కామర్సులలో మాత్రమే ఈ కోర్సులను నిర్వహించాలని పాఠ్యమైనంత త్వరలో సైన్సు కోర్సులను ప్రవేశ పెట్ట వచ్చని కూడా సిఫార్సు చేశారు

కొలి డిగ్రీ కోర్సులు గడువుకు నాలుగేళ్లు వుండాలనీ ప్రతిభా వంతులైన విద్యార్థులకు మూడేళ్ల కోర్సు చాలనీ విద్యార్థులు చల్లించ వలసిన ఫీజు మొదటి సంవత్సరంలో ఎక్కువగా వుండాలనీ రెండు మూడవ సంవత్సరాలలో తగ్గించాలనీ చదలగవ సంవత్సరంలో ఫీజులే అసలు లేకుండా చేయాలనీ కూడా సిఫార్సు చేశారు.

ఈ కోర్సులు ప్రస్తుతానికి ఢిల్లి విశ్వవిద్యాలయం ఆధ్వర్యం నిర్వహించాలనీ పునర్విచారణ తరగతులు రేడియో టెలివిజన పాఠాలు కూడా వుండాలని ఈ సంఘం సిఫార్సు చేసింది

'డా. రాధాకృష్ణన్ జన్మదినం ఉపాధ్యాయ దినంగా జరిపాలి'

ఆరోజు సంక్షేమనిధి సేకరించాలని ఉపాధ్యాయులకు కౌన్సిల్ సభ్యుల విజ్ఞప్తి

హైదరాబాదు, సెప్టెంబరు 2 పి.టి.ఐ.

ఉపాధ్యాయులకు ప్రాతి నిధ్యం వహిస్తున్న లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులు శ్రీయుతులు వి. పి. రాఘవాచారి పోలిశెట్టి నర్సింగరావు ఒక సంయుక్త ప్రకటనలో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ జన్మదినం సెప్టెంబరు 5 వాడు ఉపాధ్యాయదినంగా జరుపాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజలంతా ఉదారంగా ఉపాధ్యాయుల సంక్షేమ నిధికి విరాళాలివ్వాలని విద్యార్థులు వారి తలిదండ్రులు యథాశక్తి విరాళాలివ్వడానికి ముందుకు రావాలని వారు అభ్యర్థించారు.

రాష్ట్రంలోగల ఉపాధ్యాయ సంఘాలన్నీ ఉపాధ్యాయ సంక్షేమనిధి సేకరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు. ప్రాథమిక పాఠశాల మొదలుకొని యూనివర్సిటి వరకు మొత్తం ఉపాధ్యాయులు విరాళాలు దేల్లించాలని వారు విజ్ఞప్తి చేశారు.

ట్రివేండ్రం మెడికల్ విద్యార్థి ఆత్మహత్య

ట్రివేండ్రం సెప్టెంబర్ 2 యు ఎన్ ఐ.

ట్రివేండ్రం మెడికల్ కాలేజి తొలి సంవత్సరం విద్యార్థి పి. నారాయణన్ నిన్న ఆత్మహత్య చేసుకున్నాడు.

కాలేజి లేబోరేటరీలో స్పృహ కోల్పోయిన పరిస్థితిలో అతను పడి వున్నాడు. అతని పక్కన సల్ ఫ్యూరిక్ ఆసిడ్ బాటిల్ దొరికింది

ఆస్పత్రిలో చేర్చిన గంటసేపటిలోగా ఆ విద్యార్థి మరణించాడు.

పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రాజఘాట్ సమాధి సంరక్షణ సంఘం

న్యూఢిల్లి, సెప్టెంబర్ 2

రాజఘాట్ సమాధి సంరక్షణ సంఘాన్ని కేంద్ర సభ్యుల గృహనిర్మాణం పరపరా మంత్రిత్వశాఖ పునర్నిర్మించింది. పదిమంది సభ్యులతో తిరిగి ఏర్పాటు చేయబడిన ఈ సంఘానికి ఢిల్లి డిప్టీ కమిషనర్ శ్రీ భగవాన్ సాహా అధ్యక్షుడుగా నియమితులయినారు. ఈ సంఘంలో ఇద్దరు పార్లమెంటు సభ్యులు అధికార వ్యక్తులు ముగ్గురు పార్లమెంటు సభ్యులు కూడా ఉన్నారు.

క్రీడాభూమి

ఆసియా క్రీడోత్సవాలు:

హాకీ సెమీఫైనల్స్‌లో గెలిచిన ఇండియాపాకిస్తాన్‌లకు నేడుపోటీ

జకార్తా సెప్టెంబరు 2 పి.టి.ఐ

ఇక్కడ జపానీస్ క్రీడా రంగంలో జరుగుతున్న ఆసియా ఆటల పోటీలో నేడు పాకిస్థాన్ భారతదేశాల హాకిజట్టు ఫైనల్స్‌కు చేరాయి.

అన్ని విధాలా పాకిస్థాన్ ఆటతో దీటుగా తయారైన భారతజట్టు రేపు జరుగబోయే హాకిపోటీలో పాకిస్థాన్‌ను ఎదుర్కొటానికి సిద్ధంగా ఉంది.

నేటి ఉదయం భారతజట్టు జపానును 7.0 గోలులతోనూ పాకిస్థాన్ మలయానుగోళ్ళతోను సెమీఫైనల్స్‌లో నోడించి ఫైనల్స్‌కు చేరాయి.

మలయాతో నేటి ఉదయం పాకిస్థాన్ ఆడినఆట తీరు చూస్తే లెఫ్టిఎంగర్ ముతియుల్లా సెంటర్ ఫార్వర్డ్ నహీద్ సైడ్ లెఫ్ట్‌నకిర్ బంగాలను భారత జట్టు తన డిఫెన్సు విషయంలో చాలా జాగ్రత్తగా కాపాడు కోవలసి ఉంటుంది.

పాకిస్థాన్ మలయా జట్టు ఆటలో ప్రదర్శించిన నైపుణ్యాన్ని బట్టి రేపు భారత పాకిస్థాన్ల మధ్యజరిగే పోటీ చాలా తీవ్రంగా ఉండగలదని పోటీని వీక్షించిన ప్రేక్షకులు అందరూ అంగీకరిస్తున్నారు.

రేపు జరిగే హాకిపోటీలో ఈ క్రింది వారు రాణించగలరని భావిస్తున్నారు

ఇండియా :- లక్ష్మణ్, ప్రీతిపాల్ జగన్ లాల్ శర్మ దేశ్‌ముఖ్ చరణ్ జిత్ సింగ్, విమల్ జోగిందర్ గుర్ దేవ్ పర్వేజ్ పాటిల్ హమీద్.

పాకిస్థాన్ :- జఫీర్ మునీర్ యాసిన్ హెచ్. లతీఫ్ రమూల్ అన్వార్ షకీమార్ ఆలం జఫాఉద్దీన్ నహీద్ వజీర్ బంగా ముతియుల్లా.

హాకి ఆటలో ప్రతిభ చెందిన జాతులుగా ప్రపంచంలో గుర్తించ బడిన పాకిస్థాన్ భారతదేశాల మధ్య మెల్ బోర్న్ పోటీలో పాకిస్థాన్‌ను ఇండియా ఒక గోలుతో ఓడించి నప్పటి నుండి ఉభయుల మధ్య ఫైనల్స్ పోటీ చాలా తీవ్రంగా జరుగుతూ వచ్చింది.

అప్పటి ఈ పోటీలో భారతదేశం పాకిస్థాన్ పై ఒక గోలుతో మాత్రమే విజయం సాధించగల్గి గమనిస్తే అంతర్జాతీయ హాకి పోటీలో పాకిస్థాన్ త్వరితగతిని హాకి ఆటలో ప్రాబల్యాన్ని పొందించి ప్రపంచ హాకి విరుదుపోటీలో జగజట్టీగా తయారయ్యే మార్గం కాగా కానవచ్చాయి. ఇతరు వాత జరిగిన పోటీలో ఈ విధంగా జరిగింది కూడా.

మొన్నటి వరకు ప్రపంచ హాకి పోటీలో పాటిలని నిశ్చితగా ఉన్న భారతదేశం 1958 లో టోక్యోలో జరిగిన ఆసియా ఆటల పోటీలలో పైనల్సులో పాకిస్థాన్ తరిలో వోడిపోయింది. ప్రపంచ ఛాంపియన్‌షిప్ పాకిస్థాన్ సాధించటమేగాక తరువాత 1960 రోమ్ లో జరిగిన ఒలింపిక్ ఆటలపోటీలో 1 గోలుతో ఇండియా పై గెలుపును సాధించి ప్రపంచ విరుదాన్ని పొందింది.

1958 లో భారతదేశం హాకిపోటీలో పోగొట్టుకొన్న ప్రపంచ విరుదాన్ని ఈ తడవ ఈ జట్టుసాధించే అవకాశం చాలా బాగా ఉన్నదని నేటి ఉదయం జపాన్ పై 7-0 గోలులతో సెమిఫైనల

"వైట్ హౌస్ ఆరోపణ పూర్తిగా అసత్యం"

—:(o):—

అమెరికన్ విమానంపై క్యూబా నౌకలు కాల్పులు జరపనేలేదని కాస్త్రో స్పష్టీకరణ

హవానా సెప్టెంబరు. 2 (రాయిటర్)

గత గురువారంనాడు అంతర్జాతీయ జలాలలో అమెరికన్ నౌకాదళ విమానంపై క్యూబా నౌకలు కాల్పులు జరిపాయనే వాషింగ్టన్ ఆరోపణను క్యూబా నిన్న పూర్తిగా ఖండించింది.

క్యూబా నౌకలు కాల్పులు జరిపాయని వైట్ హౌస్ చేసిన ప్రకటన ద్వేషపూరితమైనదని ఈ ప్రకటన పేర్కొన్నది.

అమెరికాకు వ్యతిరేకంగా క్యూబా నౌకలుగాని విమానాలుగాని ఎన్నడూ విద్రోహచర్యలకు పాల్పడలేదని రెచ్చగొట్టే చర్యలకు క్యూబా ఎన్నడూ పాల్పడదని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ ప్రత్యేక ప్రకటనపై క్యూబా ప్రధాని ఫిడెల్ కాస్త్రో సంతకం చేశారు.

పారిశ్రామిక వివాదాలు కార్మిక న్యాయస్థానాన్ని నివేదన

హైదరాబాదు సెప్టెంబరు 1

1. షేక్ ఇస్మాయిల్ అండ్ సన్స్ బీడీ కంపెనీ కిరాణా 2. శ్రీ వయ్యూరి యాదవ్ సాహెబ్ బీడీ ఫ్యాక్టరీ కిరాణా 3. శ్రీ వయ్యూరి అబ్దుల్ సత్తార్ సాహెబ్ బీడీ ఫ్యాక్టరీ కిరాణా ఈ సంస్థల యజమానులకూ పనివారికూ మధ్య నడుస్తున్న వివాదాలకు సంబంధించి కార్మిక న్యాయస్థానానికి నివేదించారు.

గరుడబిల్లి ఏ యస్.యమ్‌కు సంవత్సరం కఠినశిక్ష

(ఆంధ్రభూమి ప్రతినిధి)

నికింజాబాద్ సెప్టెంబర్ 1

నికింజాబాద్ స్పెషల్ జడ్జి శ్రీ ఎం. వి. ఏ. మూర్తి గత శుక్రవారంనాడు తీర్పుచెప్పుతూ ఆగ్నేయ మండలంలోని గరుడబిల్లి రైల్వేస్టేషన్ మాజీ అసిస్టెంటు స్టేషన్ మాస్టరు పి. హెచ్. డి నారాయణను అవినీతి నిరోధకచట్టం కింద నేరస్థుడని నిర్ణయించి ఒక సంవత్సరం కఠినశిక్ష వంద రూపాయల జరిమానా అది చెల్లించనిపో మరో నెల కఠినశిక్ష విధించారు.

పి. హెచ్. డి. నారాయణ సౌత్ ఈస్టర్న్ రైల్వేలో గరుడబిల్లి అసిస్టెంటు స్టేషన్ మాస్టరుగా పనిచేస్తూ ఉన్నప్పుడు 1931లో యస్. పి. ఇ. పోలీసు ఇన్స్పెక్టరు ఎం. ఆర్ స్వామి వలపన్ని అతడు పి హెచ్ నారాయణరావు అనే ఒక శాఖాశ్రమ కూలీ నుండి అతనికి నాలవ తరగతి శాశ్వత ఉద్యోగాన్ని ఇప్పిస్తానని వాగ్దానంచేసి రు 100/- లంచం తీసికొంటుండగా పట్టుకొన్నారని అభియోక్త వాదం. నిందితుడు ప్రస్తుతం విజయనగరంలోని అడ్వొకేట్ శ్రీ డి జగన్నాథం. ప్రభుత్వ పక్షాన యస్ పి ఇ అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ అహ్మదుహుసేన్ పోజు చేశారు.

అన్వార్ ఉల్ ఉలూమ్ కళాశాలలో ప్రవేశిక గోష్ఠి

హైదరాబాదు సెప్టెంబర్ 1

హైదరాబాదులోని అన్వార్ ఉల్ ఉలూమ్ కళాశాల ప్రవేశిక గోష్ఠి నిర్వాహకుల ఆధ్వర్యంలో సెప్టెంబరు 6వ తేదీ సాయంత్రం 4 గంటలకు ప్రవేశికా కళాశాల అధ్యక్షుడు డా. ఎం. చెన్నారెడ్డి అధ్యక్షతన ప్రవేశికపై గోష్ఠి జరుగుతుంది. సమాచార వ్యాయశాఖామంత్రి శ్రీ వి. వి. నరసింహారావు శ్రీ మతి ఎం ఎఫ్ రెడ్డి వాలా శ్రీ పతి సర్వతిరావు ఇతరులు యీ గోష్ఠిలో పాల్గొంటారు

మదనపల్లి పరిపాలక సంఘం

హైదరాబాద్ సెప్టెంబరు 1

చిత్తూరు జిల్లా మదనపల్లి పురపాలక సంఘం స్పెషల్ అధికారు నియమించే ఈ సంవత్సరం అక్టోబరు మొదటితేదీ నుండి 1948 మార్చి నెల ఆఖరు వరకు సుమారు ఆరు నెలల పాటు లేదా ముందస్తు ఎన్నికలు జరిగేవరకు ఏది ముందు జరిగితే అప్పటి వరకు పాలకవర్గాన్ని ప్రభుత్వ ఉత్తరువు జారీచేసింది

వాహనాలవేగాన్ని అదుపులో పెటటానికి విద్యుద్దీపాలు

ఉస్మాన్‌గంజ్ నెలకొల్పాలని నిర్ణయం

హైదరాబాదు సెప్టెంబర్ 1

వాహనాలవేగాన్ని ఎప్పటికప్పుడు అలమాయిషీ చేసూ అదుపులో ఉంచేందుకు ఉస్మాన్‌గంజ్ కాస్త్రి సర్కిల్ లో విద్యుత్ దీపాలు నెలకొల్పుతున్నట్లు ట్రాఫిక్ పోలీసు డిప్యూటీ కమిషనర్ శ్రీ మహమ్మద్ అలీ నేడిక్కడ తెలియజేశారు. ఇతకు పూర్వమే ఇలాంటి దీపాలు హుసేన్ సాగర్ టాంక్ బండ్ పై నెలకొల్పబడినవి.

లక్డీకాపూల్ను విస్తరించటానికి గల అవకాశాలను కూడా పరిశీలించాలని నేడిక్కడ సమావేశమైన ట్రాఫిక్ సలహాసంఘం నిర్ణయించినదని కూడా ఆయన తెలిపారు

దబీర్‌పురా గాంధీ పురాలలో రైల్వే లెవెల్ క్రాసింగ్ వద్ద వంతెన నిర్మాణం విషయం రైల్వే అధికారులతో సంప్రదింపులు జరుపాలని కూడా ఈ సమావేశంలో నిర్ణయం జరిగింది.

నైరుతి ఆఫ్రికా సరిహద్దువద్ద పోర్చుగల్ సైనికుల దుష్ప్రవర్తనలు

ఐక్యరాజ్యసమితి సెక్యూరిటీ కౌన్సిల్

న్యూయార్క్ సెప్టెంబరు 1 (రాయిటర్)

నైరుతి ఆఫ్రికా ఉత్తర భాగంలోని కోక్వెల్ నుండి కొంతమంది ఆఫ్రికనుల ఒక జట్టును ఆ గోలాలోని పోర్చుగీసు అధికారులు ఎత్తుకొని పోయారని ఒక ప్రాంతీయ ముఖ్యుడు జరోపిస్తూ ఐక్యరాజ్యసమితికి పంపిన ఒక కేబుల్ సందేశం నిన్న విడుదల చేశారు.

ఈ కేబుల్ సందేశం గూర్చి నైరుతి ఆఫ్రికా ప్రత్యేక సంఘం ఆలోచించి శాస్త్రీయ నైపుణ్యం మెక్సికోకు చెందిన డాక్టర్ పాస్వెజార్ మార్టిన్ వెజ్ డీలాబా ఈ విషయాన్ని గూర్చి అంగోలా అధికారులతో నైరుతి ఆఫ్రికాను ఆధీన లో ఉంచుకొన్న దక్షిణాఫ్రికాతోనూ చర్చించేందుకు అధికారమిచ్చింది

ఐక్యరాజ్యసమితికి రెండు దినాల పూర్వం అందిన ఈ కేబుల్ పై ముఖ్య హూషియా క్యుటాకో సంతకంచేశారు.

దాని పాఠమిది:

"నైరుతి ఆఫ్రికాలోని కోక్వెల్ అనే పోటెకుండి 6వ డి 14మంది ఆఫ్రికనులు అంగోలా పోర్చుగీసు అధికారులచే అపహరింపబడ్డారు. వెంటనే బాధ్యులను విడుదలను కోరింది."

విద్యార్థులకు యేటా దంత పరీక్ష జరపాలి

డెంటల్ కౌన్సిల్ తీర్మానం

హైదరాబాదు సెప్టెంబరు 1 పి. టి. ఐ.

విద్యార్థులకు ప్రతి సంవత్సరమూ జరిగే వైద్యపరీక్షతోపాటు దంతపరీక్ష కూడా జరుపాలి అని అధ్యక్షుడు డెంటల్ కౌన్సిల్ గత నెల 30వ తేదీన జరిగిన సమావేశంలో తీర్మానించింది

ఈ విషయంలో సంబంధంగల విద్యాశాఖాధికారులతో సంప్రదింపులు జరిపేందుకు కౌన్సిల్ రజిస్ట్రార్‌కు అధికారమిచ్చారు

వైద్యశాఖా డైరెక్టరూ కౌన్సిల్ అధ్యక్షులూ డాక్టరు కే ఎస్. రావు సమావేశానికి అధ్యక్షత వహించారు

దంత విద్యాభివృద్ధి పరిశోధనలకొరకు కౌన్సిల్ ఒక ఉప సంఘాన్ని నియమించింది.

మహబూబ్‌నగర్ ఆగస్టు 31 [స్వ.వి.]

నూర్ కర్నూల్‌లోని పాలెం గ్రామంలో పశువుల ఆస్పత్రి మహబూబ్‌నగర్ జిల్లా పశువైద్యశాఖాధికారి శ్రీ యస్. నారాయణరావు ఈనెల 28వ తేదీన శంకుస్థాపన చేశారు

Printed by K. R. Pattabhiram. B.A. for the Proprietors at the Deccan Chronicle Press. 36 Sarojini Devi Road. Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal. I.M.E. Editor: Gora Sastri.

అస్సాం వరద బాధితులకు రెడ్‌క్రాస్ సహాయం

న్యూఢిల్లీ సెప్టెంబర్ 2 (పి. టి. ఐ)

అస్సాంలో ఆరు జిల్లాలలోని వరద బాధితుల సహాయార్థం ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ వివిధ ఆహార పదార్థాలను ఔషధాలను పంపింది.

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి సరఫరా అభివృద్ధి

సంవత్సరాంతానికి సాధ్యం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ సెప్టెంబరు 1

విజయవాడలో 33 మెగావాట్ల రెండు యూనిట్లు నెల్లూరులో 30 మెగావాట్లయూనిట్ ఒకటి హైదరాబాదులో ఒక్కొక్కటి 11 మెగావాట్ల శక్తికల రెండు థర్మోగ్యాస్ యూనిట్లు నెలకొల్పడానికిగాను రామగుండం తృతీయ పథకానికలో విద్యుచ్ఛక్తికి పెరుగుతున్న డిమాండుకు తగ్గట్టు మేరకు పెంచడానికి రామగుండం తి పథకం అంతర్భాగంగా ఏర్పాటు చేయనున్నదని వెల్లడించినది. దీని వల్ల 1963 64 నాటికి రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి ఉత్పాదనశక్తి 122 మెగావాట్లు అవుతుంది. ఈ విషయాలను రాష్ట్ర నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ ఎ. పి. సుబ్బారెడ్డి నేడు తెలిపారు.

నెల్లూరు-హైదరాబాద్ యూనిట్లకు అవసరమయ్యే విదేశ మారకాన్ని ఇదివరకే విడుదల చేయటం జరిగినదని అని ఈ సంవత్సరాంతానికి ఉత్పత్తిని ప్రారంభిస్తాయి

విజయవాడ జనరేటర్లకు విదేశ మారకాన్ని కేంద్రం త్వరలో మంజూరు చేయగలదని ఆయన ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

విజయవాడ క్లాత్ మర్చంట్స్ సంఘ వార్షికోత్సవం

విజయవాడ సెప్టెంబరు 2

క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ వార్షికోత్సవం సంఘ జూబిలీ కల్యాణ మండపంలో గత నెల 24వ తేదీన జరిగినదని సభకు ఆంధ్రప్రదేశ్ మ్యునిసిపల్ వ్యవహారాల శాఖామంత్రి గౌరవనీయులు అప్పారావు గారు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భమున సంఘ నూతన అధ్యక్షులు శ్రీ వచ్చిపులుసు వెంకట సుబ్బారావు 10 లక్షల రూపాయల ఖర్చుతో విజయవాడలో బట్టల మార్కెట్టు నిర్మాణానికై పథకాలు గౌరవనీయులు శ్రీ అప్పారావు వెంకటామయ్య గారి కృషి వలన ఆమోదించబడిన దనిన్నీ బట్టల మార్కెట్టు నిర్మాణానికై సంఘం గత సంవత్సరంగా చేస్తున్న కృషిని వివరించారు.

అధ్యక్షత వహించిన మంత్రి గౌ॥ శ్రీ అప్పారావు వెంకటామయ్యగారు తమ ప్రసంగంలో బట్టల వర్తక సంఘం ఐకమత్యంతో మార్కెటు నిర్మాణానికి కృషి చేస్తున్నందుకు అభినందించారు. విజయవాడ బట్టల వర్తకసంఘం ఐకమత్యంతో వ్యవహరించడం ద్వారా ఇతర ప్రాంతాల వాణిజ్య సంఘాలకు ఆదర్శప్రాయ మవుతున్న దన్నారు వర్తకుల సమస్యలను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించగల దన్నారు

శాసనమండలి సభ్యులు అఖిలభారత వైశ్య మహాసభాధ్యక్షులు శ్రీతుమ్మల పల్లి వీరభద్రరావుగారు ప్రాంతంలో పరిశ్రమలు స్థాపించడానికి వర్తకులు ముందుకు రావాలని ఈ ప్రాంతంలో లైసెన్సు యివ్వబడిన బట్టల మిల్లు నిర్మాణములో వర్తకులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

సంఘ సభ్యులు శ్రీ గుడిపాడ పేర్రాజు జాతీయ జెండాను శ్రీగోళ్ళ పానకాలరావు సంఘ పతాకమును ఆవిష్కరించారు కార్యదర్శి శ్రీ వి. ఎస్. ఆర్యవార్షిక నివేదికను సమర్పించారు. శాసన మండలి ఉపాధ్యక్షులు శ్రీజి. యస్. రాజు అన్నపరపు సుబ్బారావుగుప్త మున్నగు వారు మాట్లాడారు. శ్రీగుడిపాడ పేర్రాజు వందన సమర్పణ చేశారు.

నూతన సంవత్సరమునకు సంఘ కార్యవర్గమునకు యీ క్రింది వారు ఎన్నికయినారు. అధ్యక్షులు శ్రీ వచ్చిపులుసు వెంకట సుబ్బారావు ఉపాధ్యక్షులు శ్రీ గంధి రఘునందనరావు కార్యదర్శి శ్రీ కొన్నురావుల సత్యనారాయణ సహాయ కార్యదర్శి శ్రీ చలువాది పాండురంగయ్య మరి 18 గురు సభ్యులు ఎన్నికయినారు.

అగర్తలా సెప్టెంబరు (యు.యస్.ఐ)

పరిస్థితి యథాతథంగా కొనసాగిరాదనే వస్తువాదానికి విరుద్ధంగా వివాదస్పదమైన త్రిపురం చిటగాంగ్ పర్వతప్రాంతంలో పాకిస్తాన్ గస్తీ స్థావరాలను చుట్టూ కంచెలు వేస్తున్నట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలియవచ్చింది.

ఈ ప్రాంతంలో పాకిస్తాన్ సైనికులు గస్తీ చర్యలు జరుపుతున్నట్లు ఈ వార్తల ద్వారా తెలుస్తున్నాయి

విభజించి పాలించడమే వెర్వోర్డ్ విధానం

—:(o):—

దక్షిణాఫ్రికా లిబరల్ పార్టీ మహాసభలో ఆలెన్ పాటన్ విమర్శ

జొహాన్నెస్‌బర్గ్ సెప్టెంబర్ 2 రాయిటర్

భద్రతకొరకు తమ స్వాతంత్ర్యాన్ని వదలుకోవాలని దక్షిణాఫ్రికా శ్వేత జాతీయులు చాలా వరకు నిరాయుధులు కొన్నారని దక్షిణ ఆఫ్రికా లిబరల్ పార్టీ జాతీయ సంఘాధ్యక్షుడు అలన్ పాటన్ నిన్న యిక్కడ తెలియజేశారు.

న్యాయ పరిపాలన ప్రభుత్వ నిర్వహణ విషయాలలో బిటిష్ అధికారులనే సమర్థించాలని దక్షిణాఫ్రికా శ్వేతజాతీయులలో అధిక సంఖ్యాకులు భావించడం లేదని మిశ్రిత జాతులున్న దేశాలలో యిది సాధ్యంకాదని ఆయన పేర్కొన్నారు

లిబరల్ పార్టీ మహాసభల విరామ సమయంలో పాటన్ విలేకరులతో మాట్లాడుతూ ప్రధాన మంత్రి డాక్టర్ వెర్వోర్డ్ విధానాలను విమర్శించారు.

పాక్ ముస్లిం లీగ్ సదస్సు ఏర్పాటు పద్ధతి రాజ్యాంగ విరుద్ధం

అయూబ్‌ఖాన్ సోదరుడు బహదూర్ ఖాన్ విమర్శ

రావల్పిండి సెప్టెంబర్ 2 (పి.టి.ఐ)

ఈ నెల 4వ తేదీన కరాచీలో జరగనున్న ముస్లిం లీగ్ సమావేశం ఏర్పాటు చేసిన పద్ధతి "పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం అధికార దురహంకారం" అని పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ సోదరుడు సర్దార్ బహదూర్ ఖాన్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఆ సమావేశంలో పాల్గొనే వారికే కాశ్మీరానికి ఇది వివాహ హేతువు అని ఆయన అన్నారు.

ఈ సమావేశం తాలూకు సంబంధం పెట్టుకోలేనటం లేదనిఆయన అన్నారు.

లండన్ అణ్వస్త్ర వ్యతిరేక ప్రదర్శనలు వాయిదా

మధురై సెప్టెంబర్ 2 (యు.ఎన్.ఐ.)

యుద్ధాన్ని అణ్వస్త్రాల ఉత్పత్తి అణ్వస్త్ర పరీక్షలు అణ్వస్త్ర ప్రయోగాలను వ్యతిరేకించే విధంగా ప్రజలకు బోధించి వారిని అందుకు సిద్ధపరచాలని భారతీయ శాంతి సేనామండలి చేసుకున్న కార్యక్రమం అనుకున్న విధంగా కొనసాగుతుందని ఆ మండలి అధ్యక్షుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

సర్వోదయ సంఘ సమావేశాలకు హాజరయ్యేందు నిమిత్తం శ్రీ నారాయణ్ ఇక్కడకు వచ్చారు. సుప్రసిద్ధ బిటిష్ తత్వవేత్త బర్ట్రాండ్ రస్సెల్ నాయకత్వంలో ఈ నెల 9వ తేదీ లండన్‌లో జరగవలసిన అణ్వస్త్ర వ్యతిరేక ప్రదర్శనలు వాయిదావేయటమే శ్రీ నారాయణ్ పతికా ప్రకటనలో పేర్కొన్నారు

తమ మండలి కార్యక్రమం తొలుత అనుకున్నట్టు ఈ నెల 9వ తేదీ బదులు ఆ కార్యక్రమానికి ఆ జన్మదినోత్సవమైన ఈ నెల 11వ తేదీనాడు ప్రారంభమౌతుందని ఢిల్లీలోని అణ్వస్త్రరాజ్యాల ప్రతినిధులకు మెమోరాండం సమర్పించాలని కార్యక్రమంలో ముఖ్యమైన మార్పు చేసినట్టు ఆయన వివరించారు.

కాంగో సమితి దళాల సేనాని కల్నల్ గుహాకు బ్రిగేడియర్ హోదా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2 యు.యస్.ఐ

కాంగోలో ఐక్యరాజ్య సమితి సైనిక ప్రధాన కార్యాలయంలో ఉన్నత స్థానాలలో వున్న భారతీయ సైనికాధికారులలో చాలా మార్పులు ప్రమోషన్లు అమలులోకి వచ్చినట్టు నేడు ప్రకటించారు.

సమితి దళాల సైన్యాధ్యక్షుడుగా వున్న కల్నల్ జె. గుహాకు బ్రిగేడియర్ హోదా కలిగించారు. ఆయనగత సంవత్సరం సమితి దళంలో చేరారు. తనవదవీ కాలంపూర్తి చేసుకొని గత నవంబర్ లో ఐర్లాండ్‌కు వెళ్ళనున్నట్లు చేస్తున్నట్టి స్థానే బ్రిగేడియర్ గుహా సమితిదళాల సైన్యాధ్యక్షుడుగా నియమితు లైనారు.

గత రెండేళ్ళుగా చీఫ్ లాజిస్టిక్స్ ఆఫీసర్ గా పని చేస్తున్న లెఫ్టినెంట్ కల్నల్ యస్ యస్ మదన్‌కు కల్నల్ హోదా యిచ్చారు. కొత్తగా నియమించిన సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పదవికి ఆయనను నియమిస్తారు

ఢిల్లీలోని వైమానిక దళం ప్రధాన కార్యాలయంలో డెప్యూటీచైఫ్ స్టాఫ్ గా పనిచేయబడిన వింగ్ కమాండర్ ఎ. యస్. భవానీశంకర్ పైలట్ ఆపరేషన్స్ ప్రధానాధికారిగా వింగ్ కమాండర్ కిశ్వార్ సింగ్ నియమితులైనారు.

డచ్-ఇండోనీషియా ఒప్పందానికి న్యూగినీ కౌన్సిల్ ఆమోదం

హోలాండియా పశ్చిమన్యూగినీ సెప్టెంబరు 2 ఎ.పి.

న్యూగినీ కౌన్సిల్ డచ్-ఇండోనీషియన్ ఒప్పందం ప్రకారం న్యూగినీ పరిపాలన మొదట ఐక్యరాజ్య సమితికి అతర్వాత ఇండోనీషియాకు మార్పు చేయడాన్ని నేడు ఆమోదించింది.

ఆకాశవాణి

మంగళవారం

4-9-1962

హైదరాబాద్-ఎ

406.4 మీ 740 కిలోసై

ఉ 5-30 సుప్రభాతం 5-35 భక్తిరంజని | విజయవాడను డి రిలే 5-55 కార్యక్రమ వివరణ 6-00 తెలుగులో వార్తలు 6-10 సంగీత శిక్షణ | విజయవాడనుండి రిలే | 7-30 విజయవాడవలె 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8 30 కుమార్ పిస్పే; ఖయాల్ 8-45 ప్రసార సమాప్తి

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు 12-10 ఉన్నత పాఠశాలలకు ఉర్దూ | 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 మధ్యాహ్న సంగీత్ 1-15 కుమార్ పిస్పే; ఖయాల్ 1-30 వాద్య గోష్ఠి 1-50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాదు వి వలె 2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాద్ వి వలె 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 3-00 స్థానిక వార్తాకథనాలు 3-05 ప్రాంతీయ వార్తలు 3-15 సాహిత్య సందిని 6 31 నగర వాణి 7-00 తెలుగులో వార్తలు 7-15 కన్నడ వార్తలకు 7-30 సుగం సంగీత్ 7-45 రేడియో వార్తావాహిని 8-00 ప్రసంగము ఉర్దూ | 8-10 విరామ సంగీతం 8-15 పరిచయ పత్రం | తోటల ఉత్తరాలకు జవాబులు 8-30 టి జి ఎస్. వీరభద్రయ్యగారి 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 విశ్వవిద్యాలయాలకు 10-00 కుమార్ పిస్పే ఖయాల్ 10-30 అన్వర్ ఖాన్ బిస్మిల్ ఖాన్; సితార్ 11-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

60.12 మీ 4990 కిలోసై

ఉ 6-30 హైదరాబాదు ఎ వలె 7-45 ప్రసార సమాప్తి

(ప్రసారము 1 తరువాయి

49.02 మీ 6120 కిలోసై

9-00 హైదరాబాదు ఎ వలె 9-45 ప్రసార సమాప్తి.

42.02 మీ 7140 కిలోసై

మ॥ 11-40 హైదరాబాద్ ఎ వలె 12-10 నాదస్వరం 12-30 హైదరాబాదు ఎ వలె 2-00 వాతావరణ సూచన 2-30 ప్రసార సమాప్తి.

31.12 మీ 4990 కిలోసై

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-45 హైదరాబాదు ఎ వలె 8-00 లయచిత్రం: అటకాళం 8-15 హైదరాబాద్ ఎ వలె 9-15 శాస్త్రీయ సంగీతము 9-30 హైదరాబాదు ఎ వలె 10-00 హరికథ విజయవాడ నుండి రిలే) 11-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ 840 కిలోసై

ఉ 5-30 సుప్రభాతం 5-35 భక్తిరంజని 5-55 ప్రసారతరంగిణి 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీతశిక్షణ 7-30 ఎమ్. చంద్రశేఖరన్; వయోలిన్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 శాస్త్రీగానము 11-40 ఉన్నత పాఠశాలలకు | హైదరాబాద్ నుండి రిలే | 12-10 గీతము జరి 12-30 కార్మికుల కార్యక్రమము హైదరాబాద్ నుండి రిలే | 1-00 పేరంటం శ్రీల కార్యక్రమము 1-30 వాద్య చిత్రం; 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా॥ 3-00 స్థానిక వార్తాకథనాలు 3-05 ప్రాంతీయ వార్తలు 3-15 సాహిత్య సందిని | హైదరాబాద్ నుండి రిలే | 6-30 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-45 రేడియో వార్తావాహిని హైదరాబాద్ నుండి రిలే 8-00 ఇండ్రధనుస్సు 8-30 ఉభయకుశలోపరి కోరికల ఉత్తరాలకు జవాబులు 8-45 సినీ సంగీతము 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 వాద్య సంగీతం 9-30 విశ్వవిద్యాలయాలకు [హైదరాబాద్ నుండి రిలే] 10-00 హరికథ 11-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సెప్టెంబర్ 7న మెక్సికో అధ్యక్షుని ఆగమనం

న్యూఢిల్లీ సెప్టెంబర్ 2 (యు.ఎన్.ఐ

మెక్సికో అధ్యక్షుడు డా॥ అడాల్ఫో లోపెజ్ మాటూస్ ఇండియాలో మూడురోజుల పర్యటన కార్యక్రమం పై ఈ సెప్టెంబర్ 7వ ఇక్కడికి వస్తున్నారు.

మెక్సికో అధ్యక్షునికి రాష్ట్రపతి రాధాకృష్ణన్ ప్రధానిజవహర్ లాల్ స్వాగతం చెప్పారు.

ఆదేరోజు ఆయన ప్రధానిజవహర్‌లాల్‌తో సమావేశములు జరుపుతారు.

అంబాలాలో వందమంది ఖైదీల విడుదల

—:(o):—

జైళ్ళ శాఖా మంత్రి రెమిషన్ మంజూరుచేసినఫలితం

అంబాలా సెప్టెంబర్ 2 పి టి ఐ)

పంజాబ్ జైళ్ళ శాఖా మంత్రి శ్రీ గ్యాని జైల్ సింగ్ నిన్నటి రోజు మంజూరు చేసిన రెమిషన్ ఫలితంగా సుమారు వందమంది ఖైదీలను వెంటనే విడుదల చేయడం జరుగుతుంది

అంబాలా సెంట్రల్ జైలులో తొలిసారిగా సందర్శించిన మంత్రి అలవాటు పడిన పాతనేరస్థుల కారా గృహవాసులు కాము పేర్కొన్న యీ జైలులో మొత్తంమీద పాటించిన అభివృద్ధి దృష్ట్యా రెమిషన్ మంజూరు చేసినట్టు వివరించారు.

ఇటీవల కొంతకాలంగా యీ జైలు పరిస్థితి చాలా మెరుగుపడినదని ఆయన అన్నారు.

సింహళంలోనిఇండియన్ల సమస్య

కొలంబో సెప్టెంబరు 1 [పి.టి.ఐ]

సిలోనులో ఉన్న భారతీయులను గూర్చి పత్రికలు భారతదేశానికి సిలోనుకూ జరుగుతున్న చర్చలు 1964లో నెహ్రూ-కోటలేవాలాల మధ్య జరిగిన ఒప్పందాన్ని ఉభయ పక్షాల సామరస్యంతో అమలులో పెట్టి భారత పౌరులుగా పౌరసత్వాలను పొందగలిగిన వారికి మార్గాలను సుగమంచేసి ఉండేలా చర్యలు జరుగుతున్నాయని సిలోన్ దక్షిణ విదేశాల గవ్యవహారాల మంత్రిత్వశాఖ పార్లమెంటరీ సెక్రటరీ శ్రీ పెలిక్స్ ఆర్. డియాస్ బండారునాయకే నిన్న తెలిపారు.

ఇప్పుడు తమ ఎదుటఉన్న సమస్య సిలోన్ పౌరసత్వానికి అర్హత లేకుండా ఉండి భారత పౌరసత్వానికి అర్హత ఉండికూడా దానికొరకు దరఖాస్తులు పెట్టుకోనట్టి వారిని గూర్చినదే అని వారు అన్నారు.

పౌరసత్వ హేతువులైన వీరిని గూర్చి భారతప్రభుత్వ వైఖరిని వివరిస్తూ వీరిని గూర్చిన బాధ్యత భారత ప్రభుత్వానిదే కాదని సిలోను ప్రభుత్వానిదే అని వారికి వీరిలో ఎవరైనా కోరి భారతదేశానికి రాదలిస్తే తాము ఆటంకపరచమని భారత ప్రభుత్వం వాదన అని వారు తెలిపారు.

ఉభయ ప్రభుత్వాల మధ్య జరుగుతున్న సంప్రదింపుల వివరాలను బయటపెట్టదలచక ఈ సమస్యావిరిష్కారంలో జటిలమైన అభివృద్ధి కలుగుతుందనే తమ ఆశ అని పార్లమెంటరీ కార్యదర్శి అన్నారు.

నెహ్రూ-కోటలేవాలా ఒప్పందం జరిగిన సమయంలో సిలోను నుండి వెళ్ళిపోదలచినవారికి ఏదో విధంగా పరిహారం కలిగే పథకాన్ని ఆలోచించి వారిని పంపించివేస్తామని సిలోన్ ప్రభుత్వం అన్నదని ఇప్పుడు సిలోన్ ప్రభుత్వం ప్రతిపాదించిన పథకం కేంద్ర భారత ప్రభుత్వానికి సానుకూలత లేన్నీ ప్రశ్న లేదని శ్రీ బండారునాయకే అన్నారు

విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖను గూర్చిన చర్చకు సమాధానమిస్తూ శ్రీ బండారునాయకే పైవిధంగా అన్నారు. సిలోను పౌరసత్వ చట్టం కారణంగా పౌరసత్వ హేతువులయిన భారతీయ కాపురస్తులను గూర్చి చర్చ కేంద్రీకృతమైంది.

యాజమాన్యంలో కార్మిక భాగస్వామ్యం అత్యంతావశ్యకం

—:(o):—

కేంద్రమంత్రి శ్రీ నందా ప్రకటన

కూనూర్ సెప్టెంబరు 2

(పి. టి. ఐ.)

యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం అత్యంతావశ్యకమని ఈ విధానాన్ని పరిగా అవగాహన చేసుకొని ఆదరించాలని పత్రికా విలేకరుల గోష్ఠిలో నిన్న ఇక్కడ కేంద్ర పరిశ్రమల కార్మికమంత్రి శ్రీ జి.ఎల్ నందా అన్నారు.

పారిశ్రామికాభివృద్ధి ప్రణాళికలు జరగాలంటే తమకు కూడా భాగం ఉన్నదనే భావన కార్మికులలో పెంపొందాలని ఆయన అన్నారు.

అత్యవసర వస్తువుల ధరల పెరుగుదలపై "పరిశ్రమల సంఘ తన నిర్ణయాలను వస్త్రవారంభంలో మరి వెలువరిస్తుందని ఆయన అన్నారు.

రష్యాలో 100 కొత్త నగరాల నిర్మాణానికి సన్నాహాలు

మాస్కో సెప్టెంబర్ 2

నగరాలను డిజైన్ చేసే పరిశుద్ధ సంస్థ యీ పదాది రష్యన్ సమాజంలో నూరు కొత్త నగరాలనూ కజక్‌స్తాన్ తజిక్‌స్తాన్‌లలోని ఐదారు పూరుల అభివృద్ధి ప్రణాళికలో అనేక కొత్త ఆవాసాలనూ డిజైన్ చేస్తున్నది. వాటిలో తూర్పు సైబీరియాలో కొస్నోయార్‌స్క్ పట్టణంలో లోల్లోయ్ ఉలియు త్రిటోవో అనే రెండు కొత్త నగరాలున్నాయి. ఇప్పుడు అడవి బలిసివున్న ప్రదేశాలలో యీ నగరాలు అవతరిస్తాయి. ఒక్కొక్క నగరంలో 200 000 జనాభావుంటుంది.

1917 అక్టోబరు విప్లవం తరవాత సోవియట్ దేశంలో 900 కొత్త నగరాలు నిర్మించబడ్డాయి. వీటిలో యాకుటియాలోని వజ్రపుగనుల కేంద్రం మిర్నీ, బష్కిరియాలోని నూనె కేంద్రం తమబీ లోహ పారిశ్రామిక కేంద్రం దుసాబీ రసాయనిక పారిశ్రామిక కేంద్రం సుమ్‌గయిత్ [యీ రెండూ కాక సవ్‌లో ఉత్పత్తి కేంద్రం యాంగిర్ తజికిస్తాన్‌లో విద్యుదుత్పాదక కేంద్రం నురెక్ అంగారా నదిపై పెద్దజలవిద్యుత్ కేంద్రం నగరమైనవి కొస్నోయార్స్క్ మొదలగు నగరాలను పేర్కొనవచ్చును.

కొత్త నగరాలలో జీవితం సౌకర్యవంతంగా వుంటుంది. ఈ నగరాలు పెద్ద నివాస ప్రాంతాలుగా విభజించబడతాయి. రవాణా మార్గాలు వాటి మధ్య నుండి కాక వాటి ప్రక్కనుండి వేయబడతాయి.

ఇప్పుడు సోవియట్ దేశంలో 4500 పట్టణ వాసులున్నాయి. పట్టణాల జనాభా పెరుగుతూంది. ఇప్పుడు దేశంలో పట్టణాలలో 112 మిలియన్ ప్రజలు గ్రామాలలో 108 మిలియన్ ప్రజలు నివసిస్తున్నారు

సప్త